రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సాప్ ద్వారా పంపగలరు

RNI.No.TGTEL/25/A1964

# తొలి ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక

రిపోర్టర్లు కావలెను

సామాన్యుడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా మాతవంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాల్లో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు | మండల | నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 44 ఎడిటర్ :పెనుగొండ సతీష్ మంగళవారం 16 సెప్టెంబర్ 2025 పేజీలు 8 వెల 5.00

## సిఎం రేవంత్‌తో
# యూఎస్ కాన్సూల్ జనరల్ విలయమ్స్ భేటీ



హైదరాబాద్, (ఆకాంక్ష న్యూస్)సెప్టెంబర్ 15 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యూఎస్ కాన్సులేట్ కాన్సుల్ జనరల్ లారా విలియవ్స్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి, తదితర అంశాలను వీరు చర్చించారు. ఇఈవలే విలియమ్స్ హైదరాబాద్ కాన్సూల్జనరల్‌గా బాధ్యతలు స్వీకరించారు.



# పకడ్బందీగా వీధి దీపాల నిర్వహణ

- సోలార్ పవర్‌పై సాధ్యాసాధ్యాల పరిశీలన
- ఐఐటి సంస్థలతో ఆడిటింగ్ జరిపేలా చర్యలు
- పెద్ద కంపెనీల నుంచి టెండర్ల ఆహ్వానం
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం



హైదరాబాద్, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 15 : వీధిదీపాల నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుంచి వెంటనే టెండర్స్ పిలవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్ఎంసీ అధికారులతో సీఎం రేవత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశంలో అధికారులకు పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. వీధి దీపాలకు సోలార్ పవర్‌ను వినియోగించడంపైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని మార్గనిర్దేశర చేశారు. రాష్ట్రంలోని అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని ఆదేశించారు. ఏఐతో ఎప్పటికప్పుడు విశ్లేషణ చేయాలని సూచించారు. గ్రామాల్లో వీధిదీపాల నిర్వహణను గ్రామ పంచాయతీకి అప్పగించాలని మార్గనిర్దేశర చేశారు . రాష్ట్రంలో వీధిదీపాల

2 లో

# సంక్షేమం,అభివృద్ధి ఆగిపోయిందన్న హరీష్



హైదరాబాద్, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 15 : రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పూర్తిగా ఆగిపోయాయని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. బిల్లులు ఇవ్వట్లేదని ప్రైవేటు-ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ బందు చేశారని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులు ఆపేయడంతో కాలేజీలు బందు అయిపోయాయని హరీష్ రావు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వ తీరు వల్ల చాలా సమస్యలు మొదలయ్యాయని విమర్శించారు.

# ఫీజు బకాయిల పాపం బిఆర్ఎస్‌దే

- నాలుగేళ్ల పాటుచెల్లించకుండా పెండింగ్
- మండిపడ్డ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



హైదరాబాద్, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 15 : విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిల పాపం ముమ్మా టికీ బిఆర్ఎస్‌దేనని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం నాలుగేళ్ల పాటు- ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించలేదని విమర్శించారు. నాలుగేళు పెండింగ్‌లో ఉంచడం వల్లే ఇప్పుడు ప్రభుత్వంపై భారం పెరిగిందని తెలిపారు. ఫీజులు ఎందుకు చెల్లించలేదో

2 లో

# వృత్తి కాలేజీల బంద్

- ఫీజు రియంబర్స్‌మెంట్‌పై సర్కార్ పరిశీలన
- సిఎం రేవంత్‌తో భట్టి, శ్రీదర్ బాబుల సమీక్ష



హైదరాబాద్, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 15 : ఫీజు రియంబర్స్‌మెంట్‌పై కాలేజీ యాజమాన్యాల తీరుపై ప్రభుత్వం ఆగ్రహంగా ఉంది. కాలేజీల బంద్‌తో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, ఐటిశ్యాఖ మంత్రి శ్రీధర్ బాబులు సిఎం రేవంత్‌తో చర్చించారు. ఈ క్రమంలో తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు

2 లో



# అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు

- అక్రిడేషన్ కార్డులపై విధివిధాలు రూపొందించాలి
- అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి ఆదేశం

హైదరాబాద్, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 15 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి అక్రి డిటేషన్ కార్డులు అందేలా విధివిధానా

2 లో

## విద్యార్థుల భవిష్యత్
# అగమ్య గోచరం

- ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులో అలసత్వం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం



మంచిర్యాల,(నిత్యం నిఘా) సెప్టెంబర్ 15 :: ఫీజు రీయంబర్స్ మెంట్ బ్రాండ్ అంబాసిడర్లం తామేనని సంకలు గుద్దుకున్న కాంగ్రెస్ నేతల నిర్వాకంవల్లే కాలేజీలు మూతపడి లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనమయ్యే పరిస్థితి ఏర్పడిందని

2 లో

## బండి సంజయ్‌పై
# కెటిఆర్ పరువు నష్టం దావా



హైదరాబాద్, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 15 : కేంద్రమంత్రి బండి సంజయ్‌పై పై భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ వేసిన పరువు నష్టం పిటిషన్‌పై కోర్టులో విచారణ జరిగింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బండి సంజయ్ నిరాధార వ్యాఖ్యలు చేశారని పేర్కొంటూ కేటీ-ఆర్ ఇటీ-వల పిటిషన్ వేశారు. తనకు బహిరంగ క్షమాపణతో పాటు- రూ.10 కోట్లు-

2 లో

## ఎయిర్ పోర్టులను తలపించేలా
# రైల్వేస్టేషన్ల అభివృద్ధి

- మంచిర్యాలలో 26 కోట్ల రూపాయలతో అమృత్ భారత్ పనులు
- కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్





మంచిర్యాల, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 15 : కేంద్ర ప్రభుత్వం ఎయిర్ పోర్టులను తలపించేలా రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేపట్టిందని కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్‌లో వందే భారత్ 20101 నాగ్‌పూర్-సికింద్రాబాద్ రైలు స్టాపేజీని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద, పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, శాసనమండలి సభ్యులు అంజిరెడ్డి, డిఆర్ఎం

2 లో

# మరో మూడ్రోజులు భారీ వర్షాలు

## - వాతావరణశాఖ హెచ్చరిక

హైదరాబాద్, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 15 : తెలంగాణలో మరో మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందన్నారు.

# ఎయిర్ పోర్టులను తలపించేలా రైల్వేస్టేషన్ల అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి



గోపాలకృష్ణన్, రఘు, దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి శ్రీధర్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మాట్లాడుతూ, రైల్వే స్టేషన్లను ఎయిర్ పోర్టులను తలపించేలా తీర్చిదిద్దడం జరుగుతుందని, మంచిర్యాలలో 26 కోట్ల రూపాయలతో అమృత్ భారత్ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. 2019లో దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా 150 వందే భారత్ ట్రైన్లను ప్రారంభించడం జరిగిందని, ఒక్కొక్క ట్రైన్ విలువ 130 కోట్ల రూపాయలతో తెలంగాణ రాష్ట్రంలో 5 వందే భారత్ ట్రైన్లను నడిపించడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్ నుండి పూణే, హైదరాబాద్ నుండి నాందేడ్ కు వందే భారత్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 2014 ప్రణాళికలో తెలంగాణ రాష్ట్రానికి 258 కోట్లు కేటాయించడం జరిగిందని, 2025 సంవత్సరంలో 5 వేల 337 కోట్ల రూపాయల రైల్వే బడ్జెట్ కేటాయించడం జరిగిందని తెలిపారు. 80 వేల కోట్ల రూపాయలతో చేపట్టిన 40 ప్రాజెక్టులలో భాగంగా 4 వేల 300 కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్ పనులు పూర్తయ్యాయని, 42 వేల కోట్ల రూపాయల వ్యయంతో పనులు కొనసాగుతున్నాయని, రాష్ట్రంలో రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఏ ప్రాంత అభివృద్ధి అయినా రైలు మార్గం, రోడ్డు మార్గం, విమాన మార్గాలతో ముడిపడి ఉంటుందని, ఆర్థిక అభివృద్ధిలో 11వ స్థానం నుండి 4వ స్థానంలో నిలిచామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి 1 లక్ష 50 వేల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. దేశంలో నష్టాలలో ఉన్న రైల్వే శాఖను ప్రణాళిక ప్రకారం నడిపిస్తూ లాభాలలోకి తీసుకురావడం జరిగిందని, ప్రజల అవసరాల మేరకు స్టేషన్లలో రైళ్ల నిలుపుదల చేయడం జరుగుతుందని తెలిపారు. 3 కోట్ల 50 లక్షల రూపాయలతో మంచిర్యాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, ఈ ప్రాంతం నుండి ఉదయం వేళలో హైదరాబాద్ కు ట్రైన్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమయంలో వందే భారత్ స్టాపేజీ ఇవ్వడం సంతోషంగా ఉందని తెలిపారు. మంచిర్యాల నుండి భక్తులు శబరిమలై వెళ్లేందుకు కేరళ ఎక్స్‌ప్రెస్ రైలును మంచిర్యాలలో హాల్టింగ్ చేయాలని కోరారు. 10 వేల కోట్ల రూపాయలతో రామగుండం యూరియా ప్లాంట్ రీఓపెనింగ్ చేయించడం జరిగిందని, మరొక ప్లాంట్ ఏర్పాటు చేసినట్లయితే యూరియా కొరత ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి కాలేజీల బంద్

మొదటిపేజీ తరువాయి

అంశం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. ఈ విషయంలో సీఎం ఏ.రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు కలిసి కీలకంగా చర్చించారు. ప్రభుత్వానికి అందిన సమాచారం ప్రకారం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో సిద్ధమైన విజిలెన్స్ రిపోర్ట్‌ను తిరిగి పరిశీలించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ రిపోర్ట్‌లో అనేక ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలు నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా, విద్యార్థులకు సౌకర్యాలు కల్పించకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని లాభాల కోసం వినియోగించు కున్నట్లు- స్పష్టంగా తేలినట్టు- తెలుస్తోంది. విద్యార్థి సంఘాలు కూడా ఈ రిపోర్ట్‌ను వెంటనే బహిర్గతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. కాలేజీలు విద్యా ప్రమాణాలను విస్మరించి బకాయిల చెల్లింపుల పేరుతో ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయంటూ విద్యార్థి సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. నకిలీ సిబ్బందిని చూపించి అనుమతులు పొందడం, సౌకర్యాలు కల్పించకుండా కోట్లు- దాచుకోవడం, తనిఖీలు తూతూమంత్రంగానే జరగడం వంటి అంశాలను వారు ప్రస్తావిస్తున్నారు. అంతేకాకుండా, కోట్ల రూపాయల నిధులు కాలేజీ యాజమాన్యాల మధ్య చేతులు మారుతున్నాయంటూ ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం విజిలెన్స్ రిపోర్ట్‌ను సమగ్రంగా పరిశీలిం చేందుకు సిద్ధమవుతోంది. అవసరమైతే అక్రమాలకు పాల్పడిన కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవచ్చని సంకేతాలు ఇస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుల చర్చలు ఈసారి ఎటువంటి నిర్ణయానికి దారితీస్తాయో విద్యార్థులు, కాలేజీలు, తల్లిదండ్రులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

# విద్యార్థుల భవిష్యత్ అగమ్య గోచరం

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. మూసీ సుందరీకరణ, ఫోర్త్ సిటీ, మిస్ వరల్డ్ పోటీల పేరుతో వేల కోట్లు ఖర్చు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం 15 లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తు కనబడటం లేదా? రాష్ట్ర బడ్జెట్ లో నుండి రూ.8 వేల కోట్ల రూపాయలు చెల్లించలేరా? అంటూ ప్రశ్నించారు. నక్సలైట్లను ఎన్‌కౌంటర్ చేయడంపైనా కేంద్ర మంత్రి తీవ్ర స్థాయిలో స్పందించారు. దేశాన్ని రక్షించే ఆర్మీ, చట్టాన్ని కాపాడే పోలీసుల చేతుల్లోనే తుపాకీ ఉండాలి. అట్లా కాకుండా పర్మిషన్ లేకుండా ఎవరి చేతిలో తుపాకీ ఉన్నా సంఘ విద్రోహ శక్తిగానే భావిస్తాం. అందుకే తుపాకీ విడిచి లొంగిపోవాలని కోరుతున్నాం యఅన్నారు. అట్లా కాకుండా తుపాకులతో మేం కాలుస్తూనే ఉంటాం... మీరు మాత్రం చర్చలకు పిలవాల్సిందేనంటే వినే పిరికిపంద ప్రభుత్వం మాది కాదు. నరేంద్రమోదీ ఆధ్వర్యంలో అమిత్ షా నాయకత్వంలో 2026 మార్చి నాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించి తీరుతాం అని స్పష్టం చేశారు. జాతీయ జెండా ఎగరనీయబోమని, ఎన్నికలే జరపనీయబోమని ఏ దేశపోళ్లు అనాలే... మీరే చెప్పాలంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో యూరియా కొరతకు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమేనన్నారు. సరైన ప్రణాళిక లేకపోవడం, యూరియాను బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నా చర్యల్లేకపోవడంవల్లే ఈ దుస్థితి తలెత్తిందని చెప్పారు. మంచిర్యాల రైల్వే స్టేషన్ వద్ద ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథరావులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వకపోవడంవల్ల రాష్ట్రంలోని 15 నుండి 20 లక్షల మంది విద్యార్థుల జీవితాలు నాశనమయ్యే పరిస్థితి ఏర్పడింది. గత పదేళ్లపాటు కేసీఆర్ ఫీజు రీయంబర్స్ మెంట్ ఇయ్యక తిప్పలు పెట్టారు. ఫీజు రీయంబర్స్ మెంట్ కు బ్రాండ్ అంబాసిడర్ మేమేనని ఇన్నాళ్లు సంకలు గుద్దుకున్న కాంగ్రెసోళ్లు 20 నెలలుగా ఆ బకాయిలియ్యకుండా మోసం చేస్తున్నరు ? కేసీఆర్‌కు, మీకు తేడా ఏముంది? పంజాబ్ పోయి చెక్కులిచ్చి బౌన్స్ చేసి తెలంగాణ పరువును బజారున పడేస్తే.... ఈ కాంగ్రెసోళ్లు టోకెన్ల మీద టోకెన్లు ఇస్తూ మోసం చేస్తున్నరే తప్ప పైసా ఇయ్యడం లేదు. కాంగ్రెస్ నమ్మిన పాపానికి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లయింది. ఫీజు రీయంబర్స్ మెంట్ పై ఆధారపడి ఈ రాష్ట్రంలో ఏటా 15 లక్షల మందికిపైగా పేద విద్యార్థులు డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, మెడికల్, ఎంబీఏ, ఎంసీఏ వంటి ఉన్నత కోర్సులను చదువుకుంటున్నరు. నాలుగైదు ఏళ్లుగా ఫీజు రీయంబర్స్ మెంట్ పైసలు చెల్లించకపోతే వాళ్ల పరిస్థితి ఏంది? ఫీజు రీయంబర్స్ మెంట్ ఉందనే ఉద్దేశంతోనే ఉన్నత విద్యా కోర్సుల్లో చేరిన విద్యార్థులు ఇయాళ నడిరోడ్డున పడ్డరు. ఫీజుల కట్టకపోవడంవల్ల కాలేజీలు మెడపట్టి బయటకు నెట్టేస్తున్నయి. ఫోర్త్ సిటీ-, మూసీ సుందరీకరణ, మిస్ వరల్డ్ పోటీ-ల పేరుతో వేల కోట్లు ఖర్చు చేస్తున్నరు కదా?... పేద విద్యార్థుల కోసం రూ.8 వేల కట్టలేరా? కాలేజీలు బంద్ అయితే విద్యార్థులు ఎటు పోవాలి? ఏం చదువుకోవాలి? వాళ్ల భవిష్యత్తును రోడ్డున పడేస్తారా? అని మండిపడ్డారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యమంటే? కాలేజీ యాజమాన్యాలకు ఆనాడే చెప్పిన. కాంగ్రెస్ టోకెన్ల పేరుతో మోసం చేస్తదే తప్ప మీ గోడు పట్టించుకోదని. ఆనాడు చర్చలకు వెళ్లి వాళ్ల మాటలు నమ్మి కాలేజీ యాజమాన్యాలు మోసపోయాయి. కాలేజీ యాజమన్యాల్లో కొందరు కాంగ్రెస్ తొత్తులు ఉన్నందునే వాళ్లకు ఈ దుస్థితి ఏర్పడింది. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి. తక్షణమే ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నట్లు వెల్లడించారు. పేదోడు తెలంగాణలో బతకాలంటే భయమైతుంది. రోగమొస్తే కూడా పట్టించుకునే నాథుడే లేకపాయే... ఆరోగ్యశ్రీ పథకం కూడా మాదేనని జబ్బలు చర్సుకున్న కాంగ్రెసోళ్లు ఆరోగ్యశ్రీ బకాయిలు ఇవ్వకపోవడంతో రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు రానీయ్యడం లేదు. ఆరోగ్యశ్రీ పైసలియ్యనిదే ఆసుపత్రుల్లోకి అడుగు పెట్టనిచ్చేదే లేదని ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులోళ్లు తెగేసి చెబుతున్నరు. పోనీ సర్కారు దవాఖానా-కై-నా పోదామంటే సూది లేకపాయే, మందు బిళ్లలు కూడా లేకపాయే. మరి ఏం చేయాలే.... పేదోడికి రోగమొస్తే చావాల్సిందేనా? ఇందుకోసమేనా? కాంగ్రెస్ కు ఓటేసి గెలిపించింది? ప్రజా సమస్యలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ స్పందించవు. ఏమైనా అంటే కాళేశ్వరం, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్, గొర్రెల స్కాం అంటూ రచ్చ చేస్తూ ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నయని అన్నారు. రైల్వే స్టేషన్ల అభివృద్ధి పేరుతో అదానీ, అంబానీలకు కట్టబెట్టాలని చూస్తున్నారంటూ కమ్యూనిస్టులు చేసిన వ్యాఖ్యలను మీడియా ప్రస్తావించగా.... అభివృద్ధిపై కాకుండా అడ్డగోలుగా మాట్లాడుతున్నారు కాబట్టే కమ్యూనిస్టులు కాలగర్భంలో కలిసిపోయారు. అభివృద్ధి కోసం పనిచేస్తున్నాం కాబట్టే 2 సీట్ల నుండి కేంద్రంలో వరుసగా 3 సార్లు అధికారంలోకి వచ్చినట్లు వెల్లడించారు. నక్సల్స్ చంపింది ఎవరిని? పేదలు, ఆదివాసీ బిడ్డలనే కదా? మావోయిస్టులను సమర్ధించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చిట్టెం నర్సిరెడ్డి, శ్రీపాదరావు, రాగ్యానాయక్ సహా ఎంతో మందిని నక్సల్స్ చంపారు. డ్యూటీ చేస్తున్న పోలీసులను కూడా నక్సల్స్ పొట్టనపెట్టు-కుంటు-న్నారు కదా? పొట్ట కూటి కోసం డ్యూటీ చేస్తున్న వాళ్లను చంపితే మాట్లాడరా? చనిపోయినోళ్లంతా ప్రజలే కదా? తెలుగు వాళ్లే కదా అన్నారు. దేశాన్ని రక్షించే ఆర్మీ, చట్టాన్ని కాపాడే పోలీసుల చేతుల్లోనే తుపాకీ ఉండాలి. అట్లా కాకుండా పర్మిషన్ లేకుండా ఎవరి చేతిలో తుపాకీ ఉన్నా సంఘ విద్రోహ శక్తిగానే భావిస్తాం. అందుకే తుపాకీ విడిచి లొంగిపోవాలని కోరుతున్నాం. అట్లా కాకుండా తుపాకులతో మేం కాలుస్తూనే ఉంటాం... మీరు మాత్రం చర్చలకు పిలవాల్సిందేనంటే వినే పిరికిపంద ప్రభుత్వం మాది కాదు. నరేంద్రమోదీ ఆధ్వర్యంలో అమిత్ షా నాయకత్వంలో 2026 మార్చి నాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించి తీరుతాం. జాతీయ జెండా ఎగరనీయని, ఎన్నికలే జరపనీయని, ఆదివాసీ అమాయకబిడ్డలను చంపేటోళ్లను ఏమనాలి? మీరే చెప్పండని అన్నారు. గ్రామ పంచాయతీలకు ఒక్క పైసా ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే దమ్ములేక రకరకాల సాకులు చెబుతోంది. గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులిస్తోంది కేంద్రమే. అయినా కేంద్రం ఏమీ ఇవ్వడం లేదని తిట్టడం సిగ్గు చేటు. రబీ సీజన్‌లో 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపితే... 2.05 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మిగిలింది. ఆ యూరియాను ఏం చేశారో చెప్పడం లేదు. పంపిణీ చేసిన యూరియాను ప్లాన్ ప్రకారం సరఫరా చేయడం లేదు. పైగా యూరియాను బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నా పట్టించుకోరు.

# అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు

మొదటిపేజీ తరువాయి

లను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో హోమ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవి గుప్తా, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐఅండ్‌పిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్‌వో జి.మల్సూర్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్ట్‌ల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటుందని, ఇందుకోసం హై పవర్ కమిటీని కూడా పునరుద్దరించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఉమ్మడి రాష్ట్రంలో 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జి.ఓ. జారీచేసిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆ ఊసే ఎత్తలేదని విమర్శించారు. అలాగే, జర్నలిస్టుల జీత భత్యాలకు సంబంధించి త్రైపాక్షిక కమిటీని కూడా పునరుద్దరిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల హెల్త్ పాలసీపై సమగ్రంగా చర్చించామని, ఇన్సూరెన్స్ పాలసీలో ఏది జర్నలిస్టులకు ప్రయోజనకరంగా ఉంటుందో అనే అంశంపై ఆరోగ్యశ్రీ విభాగంతో కలిసి లోతైన అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. అక్రిడిటేషన్ పాలసీపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక వెబ్‌సైట్‌ను తక్షణమే రూపొందించాలని అధికారులకు సూచించారు. జర్నలిస్టులకు అవార్డులను పునరుద్దరిం చాలని ప్రెస్ అకాడెమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి పట్ల మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ సి.ఇ.ఓ. ఉదయ్ కుమార్, కార్మిక శాఖ అడిషనల్ కమిషనర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిల పాపం బిఆర్ఎస్‌దే

మొదటిపేజీ తరువాయి

చెప్పాలన్నారు. ఇవన్నీపక్కనెట్టి బురద జల్లుతున్నారని మండిపడ్డారు. పల్లెల్లోనే కాదు.. పట్టణాల్లోనూ భారత రాష్ట్రసమితికి ప్రజల ఆదరణ లేదన్నారు. దుర్గం చెరువుపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణం తప్ప.. తెలంగాణకు ఆ పార్టీ చేసిందేమీ లేదని ఆక్షేపించారు. కేటీఆర్ భాష, సంస్కృతి బాగాలేదని.. సీఎంపై వ్యక్తిగత దూషణలు సరికాదన్నారు. యూరియా విషయంలో భారత రాష్ట్ర సమితి దుష్ప్రచారం చేస్తోందని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. సరిపడా యూరియాను ఇవ్వని కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. రైతుల పక్షాన మోదీని, కేంద్రాన్ని భారత రాష్ట్ర సమితి నేతలు ఎందుకు నిలదీయడంలేదని ప్రశ్నించారు. అవినీతి కేసుల్లో ఇరుక్కున్న ఆ పార్టీ నేతలు భాజపాకు భయపడుతున్నారని ఆరోపించారు. కేంద్రాన్ని ప్రశ్నిస్తే.. కేసులు బిగుసుకుంటాయని భారత రాష్ట్ర సమితిలో భయం పట్టు-కుందని వ్యాఖ్యానించారు.

# బండి సంజయ్‌పై కెటిఆర్ పరువు నష్టం దావా

మొదటిపేజీ తరువాయి

చెల్లించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై సిటీ సివిల్ కోర్టు సోమవారం విచారణ జరిపింది. డిసెంబర్ 15న ఈ కేసు విచారణకు హాజరు కావాలని బండి సంజయ్‌కు సమన్లు జారీ చేసింది.

# పకడ్బందీగా వీధి దీపాల నిర్వహణ

మొదటిపేజీ తరువాయి

ఏర్పాటు-, నిర్వహణలో సమూల మార్పులు తీసుకు రావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేమ నరేందర్‌రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో పాటు- అనేక ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు-, నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుండి -టె-ండర్లను పిలవాలని సూచించారు. దీనివల్ల పారదర్శకత పెరిగి, సేవల నాణ్యత మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, వీధిదీపాల కోసం సౌరశక్తి వినియోగం సాధ్యాసాధ్యాలను లోతుగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వీధిదీపాల పనితీరును నిర్ధారించడానికి ఐఐటీ-వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సీఎం ఆదేశించారు. అంతేకాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేసి, కేంద్రంగా పర్యవేక్షించే విధానాన్ని రూపొందించాలని సూచించారు. దీని ద్వారా ప్రతి దీపం స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. వీధిదీపాల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కృత్రిమ మేధస్సు ద్వారా ఎప్పటికప్పుడు విశ్లేషణ జరిపి, సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కారాలు తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో వీధిదీపాల నిర్వహణను పూర్తిగా గ్రామపంచాయతీలకే అప్పగించాలని నిర్ణయించారు. సర్పంచ్‌లకు దీపాల ఏర్పాటు-, నిర్వహణపై పూర్తి అధికారం ఇవ్వబడుతుంది. అయితే, ఈ పనులపై ఎంపీడీవో స్థాయిలో పర్యవేక్షణ ఉండాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి వీధిదీపం, ప్రతి పోల్‌పై సర్వే చేయాలని సీఎం ఆదేశించారు. దీని ద్వారా సమస్యలు, లోపాలు, అదనపు అవసరాలను గుర్తించి త్వరితగతిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటు-ందని అన్నారు. వీధిదీపాల వ్యవస్థను ఆధునీకరించడానికి తీసుకుంటున్న ఈ చర్యలు రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒక మోడల్‌గా నిలుస్తాయని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు.

# అబద్ధపు హరిచంద్రులు రామగుండానికి వచ్చారు

## - వీరిద్దరికీ తోడు అమెరికా నుండి ఒక్కడు వచ్చి మీడియా సమావేశాలు పెడుతున్నారు..

## - మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు...



గోదావరిఖని (ఆకాంక్ష) : రామగుండం నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు వేడెక్కుతున్నాయి. "అబద్ధపు హరిచంద్రులు రామగుండానికి వచ్చారు. వీరిద్దరికీ తోడు అమెరికా నుండి ఒక్కడు వచ్చి మీడియా సమావేశాలు పెడుతున్నారు" అంటూ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి, బొంతల రాజేష్ లు అన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ....గత 20 నెలలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి ముందస్తు ప్రణాళికలో భాగంగా రోడ్డు వెడల్పు కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. మరో 200 మెగావాట్ల ప్రాజెక్టు కోసం కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. రామగుండాన్ని బొందల గడ్డగా మార్చి విధ్వంసాన్ని సృష్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికా నుండి వచ్చిన వ్యక్తి కోసం ఇద్దరు ఒకటైనట్లు ప్రెస్‌మీట్లు పెట్టడం ప్రజలను మోసం చేయడమేనని ఆరోపించారు. "ఎవరి ఇళ్లను కుల్చివేశారో, ఎవరికైతే అన్యాయం జరిగిందో వారిని ఒక్కరిని తీసుకువచ్చి దమ్ముంటే ప్రెస్ మీట్ పెట్టించండి" అని సవాలు విసిరారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలను ప్రజలు తన్ని తరిమివేసే పరిస్థితి వస్తుందని వ్యాఖ్యానించారు. కాంట్రాక్టు కార్మికులకు ?5,000 బోనస్ ఇప్పించిన ఘనత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌దేనని గుర్తుచేశారు. అసలు ఎమ్మెల్యే అంటే ఎలా ఉండాలో రాజ్ ఠాకూర్ చూపించారని అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. సోమరపు సత్యనారాయణ, కోరుకంటి చందర్ లు రామగుండం నియోజకవర్గానికి ఏమి చేయలేదు. డబ్బులు తీసుకుని సింగరేణి భూములను లంచాలతో రిజిస్ట్రేషన్ చేయించిన ఘనత కోరుకంటి చందర్ దే" అని విమర్శలు వినిపించాయి. రామగుండం అభివృద్ధి కోసం ఇప్పటివరకు 34 వేల కోట్ల రూపాయలతో వివిధ లక్షణాలను పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నామని, 850 కోట్ల నిధులను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెచ్చారని నాయకులు వివరించారు. ప్రజలు

# సింగరేణి కార్మికులకు వెంటనే లాభాల వాటా ప్రకటించాలి : టిఎన్టియుసి



గోదావరిఖని (ఆకాంక్ష) : రామగుండం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘం సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (టిఎన్టియుసి) కార్యాలయంలో సోమవారం కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయలు ఏడుకొండలు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కార్మికుల కోసం వెంటనే లాభాల వాటా ప్రకటించాలన్నారు. దసరా పండుగ సందర్భంగా గత సంవత్సరం మాదిరిగా అడ్వాన్స్‌తో పాటు బోనస్ కలిపి 50 శాతం మొత్తాన్ని కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కూడా అడ్వాన్స్ ఇవ్వడంతో పాటు లాభాల వాటా విషయంలో శాశ్వత ఉద్యోగుల మాదిరిగానే 40 శాతం ఇవ్వాలని యాజమాన్యం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు సింగరేణి యాజమాన్యం ఈ ఏడాది లాభాల వివరాలు వెల్లడించకపోవడం విచారకరమని, తక్షణమే అవి ప్రకటించాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు. కార్మికుల శ్రేయస్సు దిశగా ప్రభుత్వం, యాజమాన్యం నిబద్ధతతో ముందుకు రావాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ టిఎన్టియుసి అధ్యక్షులు ముదిగంటి దామోదర్ రెడ్డి, రామగుండం టిఎన్టియుసి సింగరేణి కాలరీస్ కోశాధికారి పెగడపల్లి రాజనర్సు, ప్రచార కార్యదర్శి కొండి శ్రీనివాస్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి బెక్కం వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నల్లబ్యాడ్జీలతో నిరసన




పెద్దపల్లి(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఆదివారం ఉదయం ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు నల్లబ్యాడ్జీలు ధరించి ప్రభుత్వంపై తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు రావలసిన రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు అందకపోవడం వల్ల తీవ్ర సమస్యలు ఉత్పన్నమయ్యాయని వారు వాపోయారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్నిసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసినా ఇప్పటికీ స్కాలర్షిప్ నిధులు విడుదల కాలేదు. దీంతో ఉపాధ్యాయులకు జీతాలు సకాలంలో చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, మరోవైపు విద్యార్థులు పరీక్ష ఫీజులు, పాఠ్యపుస్తకాలు, ఇతర విద్యా అవసరాలకు నిధులు లేక ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక, 14వ తేదీన ప్రభుత్వంతో జరిగిన చర్చలు విఫలమవడంతో రాష్ట్రంలోని అన్ని డిగ్రీ, పీజీ కళాశాలలు నిరవధిక బంద్‌కు సిద్ధమవుతున్నాయని యాజమాన్య వర్గాలు వెల్లడించాయి. విద్యార్థుల భవిష్యత్తును నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సమస్యను పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల నిరసన

## - పెన్షన్ పెంపు, మెరుగైన వైద్య సదుపాయాల కోసం డిమాండ్



గోదావరిఖని (ఆకాంక్ష) : దేశానికి శక్తిని అందించడానికి తమ యౌవనాన్ని అంకితం చేసిన బొగ్గు విశ్రాంత ఉద్యోగుల సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాని పరిస్థితి కొనసాగుతుందని ఆరోపిస్తూ విశ్రాంత ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. "ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్" జాతీయ పిలుపు మేరకు ఈ రోజు కోల్‌కత్తా లోని కోల్ ఇండియా ప్రధాన కార్యాలయం ముందు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల బొగ్గు రిటైర్డ్ ఉద్యోగులు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ఆందోళనకు సంఘీభావంగా హైదరాబాద్ లో నివసిస్తున్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులు పోచారం మున్సిపాలిటీ పరిధిలోని సుప్రభాత్ టౌన్ షిప్ లో బ్లాక్ బ్యాడ్జీలు ధరించి, ప్లేకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ, గత 27 సంవత్సరాల క్రితం ప్రవేశపెట్టిన కోల్ మైన్స్ పెన్షన్ స్కీం%-%1998 ప్రకారం కనీస పెన్షన్ రూ.350గా నిర్ణయించగా, ఎన్నో ఆందోళనల ఫలితంగా అది రూ.1000కి పెంచారని గుర్తు చేశారు. అయితే ఈ మొత్తం విశ్రాంత ఉద్యోగుల జీవనావసరాలను తీర్చడానికి సరిపోవడం లేదని ఆయన విమర్శించారు. కోల్ మైన్స్ పెన్షన్ చట్ట ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పెన్షన్ సవరణ జరగాలని ఉన్నా ఇప్పటి వరకు అమలు చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సిఫార్సులను నిర్లక్ష్యం చేస్తూ వస్తున్నారని ఆయన ఆరోపించారు. పారిశ్రామిక వినియోగదారుల ధరల సూచికకు అనుగుణంగా డి.ఏ. అనుసంధానం చేస్తూ పెన్షన్ పెంచాలని, ప్రతి ఐదు సంవత్సరాల వేతన ఒప్పందంతో పాటు పెన్షన్ కూడా పెరగాలని, కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్‌ను రద్దు చేసి కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ పెన్షన్ ట్రస్ట్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్, బొగ్గు సంస్థల వార్షిక లాభాల నుంచి మూడు శాతం పెన్షన్ ఫండ్ కు కేటాయించాలని, ఉద్యోగులకు%-%అధికారులకు ఒకే రకమైన వైద్య విధానం కొనసాగాలని కోరారు. అదేవిధంగా, హైదరాబాద్ లో సింగరేణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ త్వరగా స్థాపించి అందులో అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా అపరిమిత వైద్య సేవలు అందించాలని వేణు మాధవ్ స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బంగారి రాజయ్య, కె.బీరయ్య, లక్ష్మీ నారాయణ, గీస కనకయ్య, పూర్ణ ప్రకాష్, కొట్టే మల్లయ్య, నర్సయ్య, ప్రతాప్ సింగ్ రామరాజు, రఫిక్, ప్రభాకర్ తదితర సింగరేణి విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# పుణ్యకార్యానికి విద్యార్థుల ముందడుగు




గోదావరిఖని (ఆకాంక్ష) : గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని శ్రీరామ విద్యానికేతన్ విద్యార్థులు వినాయక చవితి సందర్భంగా నిజమైన పుణ్యకార్యానికి ముందడుగు వేశారు. ఉత్సవాల్లో వచ్చిన విగ్నేశ్వరుని డబ్బులను సద్వినియోగం చేస్తూ కుట్టు మిషన్‌ను కొనుగోలు చేసి, దాన్ని సహాయం అవసరమున్న కుటుంబానికి అందించారు. రామగుండం విలేజ్‌కు చెందిన ధర్మాజీ స్వరూపకు ఈ యంత్రాన్ని విద్యార్థులు బహుకరించారు. రెండు సంవత్సరాల క్రితం జరిగిన ప్రమాదంలో భర్త మృతిచెందగా, చిన్న పాపతో ఒంటరిగా జీవనం సాగిస్తున్న స్వరూపకు ఉపాధి మార్గం కల్పించాలన్న ఆలోచనతో ఈ స్ఫూర్తిదాయక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎస్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా నిలిచారని అభినందించారు. హెచ్.ఎం. ఎస్. జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమం హాజరైన వారిలో విశేషంగా చైతన్యాన్ని కలిగించింది. విద్యార్థుల చిన్నపాటి సహకారమే పెద్ద మార్పు తెస్తుందన్న సందేశాన్ని ఈ పుణ్యకార్యం అందించింది.

# లయన్స్ క్లబ్ ఆఫ్ మగువా ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే వేడుకలు



గోదావరిఖని (ఆకాంక్ష) : ఇంజనీర్స్ డే సందర్భంగా డిస్ట్రిక్ట్ 320 లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం మగువా ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. గోదావరిఖని కళ్యాణ్‌నగర్‌లోని ఆపిల్ కిడ్స్ స్కూల్‌లో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో క్లబ్‌కు చెందిన సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంలో క్లబ్‌కు చెందిన ఇద్దరు ప్రముఖ ఇంజనీర్లను ప్రత్యేకంగా సత్కరించారు. చార్టర్ ప్రెసిడెంట్ లయన్ సోమరపు లవణ్య ఇంజనీర్‌గా ఉన్నప్పటికీ ప్రజాసేవను తన జీవితమంతా మోటోగా ఎంచుకుని సమాజానికి విశేషమైన సేవలు అందిస్తున్నారని, రాజకీయ రంగంలోనూ తన ప్రతిభతో ప్రత్యేక స్థానాన్ని సంపాదించారని నిర్వాహకులు కొనియాడారు. అలాగే లయన్ అర్చనారావు గారు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా క్వాలిటీ కంట్రోల్ %డ% ఇన్స్పెక్షన్ విభాగంలో సుందిళ్ల బారేజ్ %-% కాళేశ్వరం ప్రాజెక్టులో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూ వృత్తి పరంగా అంకితభావం, నిబద్ధతతో పనిచేస్తూ మగువా క్లబ్‌కు గౌరవాన్ని తీసుకువస్తున్నారని ప్రశంసలు అందుకున్నారు. ఇంజనీర్ల కృషి దేశ అభివృద్ధికి పునాది అని సభ్యులు పేర్కొంటూ, ఇలాంటి కార్యక్రమాలు యువతలో స్ఫూర్తి నింపుతాయని అభిప్రాయపడ్డారు.

# గోదావరిఖని లో డాక్టర్ ప్రసన్నకుమార్ కు ఘన సన్మానం



గోదావరిఖని(ఆకాంక్ష) : సింగరేణి ఏరియా ఆసుపత్రిలో డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ (డివై సీఎంఓ)గా ఇటీవలే పదోన్నతి పొందిన డాక్టర్ పి.ప్రసన్నకుమార్ కు ఘన సన్మానం జరిగింది. సోమవారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘానికి చెందిన నాయకులు డాక్టర్ ప్రసన్నకుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు బొకే అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందినందుకు స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, సీనియర్ జర్నలిస్టు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, ఆలయ ఫౌండేషన్ అడిషనల్ సీఈవో మిట్టపల్లి రాజేందర్ కుమార్, సభ్యులు ఆర్నకొండ వెంకటేశ్వర్లు, సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సీనియర్ నాయకులు పానుగంటి రాజలింగం, కొంకటి వెంకటేష్, కొంకటి సిద్ధార్థ, ఆలయ ఫౌండేషన్ సభ్యులు మూగల మహేష్, రామంచ తిరుపతి, కొలుగూరి వెంకటేష్, పోగుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సన్మాన కార్యక్రమం గోదావరిఖని సింగరేణి ఆసుపత్రి వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చింది.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బిజెపి


## వై. యాకయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి



గోదావరిఖని (ఆకాంక్ష) : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరిస్తూ బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రచారం చేస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వై. యాకయ్య ఆరోపించారు. గోదావరిఖని పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పార్టీ కార్యాలయంలో "తెలంగాణ విలీనం %-% వాస్తవాలు, వక్రీకరణలు" పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వై. యాకయ్య మాట్లాడుతూ దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ చరిత్రను వక్రీకరిస్తూ ప్రజలను నిజాల నుండి దూరం చేసే ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ%-%ముస్లింల మధ్య జరిగిన యుద్ధంగా చూపించేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర పన్నాయని విమర్శించారు. రజాకార్ సినిమా, కాశ్మీర్ ఫైల్స్, కేరళ స్టోరీ వంటి చిత్రాల ద్వారా హిందువులు%-%ముస్లింల మధ్య చీలికలు సృష్టించే ప్రయత్నం జరుగుతోందని ఆయన అన్నారు. వాస్తవానికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమి కోసం, పేదల విముక్తి కోసం సాగిందని, ఇది ఎప్పటికీ మతాల మధ్య యుద్ధం కాదని యాకయ్య స్పష్టం చేశారు. ఆ పోరాటంలో 4000 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు నిజాం దమనకాండకు బలైనప్పటికీ, ఒక్క బీజేపీ%-%ఆర్ఎస్ఎస్ కార్యకర్త కూడా లేరని గుర్తుచేశారు. పోరాటంలో పాల్గొనని వారికి దాని గురించి మాట్లాడే అర్హత లేదని దుయ్యబట్టారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ కుట్రల వలన సమాజంలో విభేదాలు పెరుగుతున్నాయని, ప్రజలు వాటిని గుర్తించి తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. నిజాలు ప్రజలకు తెలియజేయడానికి సెప్టెంబర్ 17న సాయంత్రం 4 గంటలకు గోదావరిఖని పార్టీ కార్యాలయంలో "తెలంగాణ విలీనం %-% వాస్తవాలు, వక్రీకరణలు" అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సదస్సుకు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జి. నాగయ్య హాజరుకానున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వేల్పుల కుమారస్వామి, పట్టణ కార్యదర్శి ఏ. మహేశ్వరి, నాయకులు నెర్వట్ల నరసయ్య, గొట్టే తిరుపతి, మండల రాజయ్య, ఉడ్నాల తిరుపతి, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి అక్రమ కబ్జాపై జిల్లా కలెక్టర్ దృష్టికి

## - ఓదెలలో ప్రభుత్వ భూమి అక్రమ కబ్జా ఆరోపణ



ఇట్లు

రాచర్ల తిరుపతి
తండ్రి: అంజయ్య
గ్రామం:పోత్కపల్లి,
మండలం: ఓదెల,
జిల్లా: పెద్దపల్లి
ఫోన్ నెం. 8179660614



ఓదెల,పెద్దపల్లి (ఆకాంక్ష) : ఓదెల మండలం పోత్కపల్లి గ్రామానికి చెందిన రాచర్ల తిరుపతి మరోసారి ప్రభుత్వ భూమి అక్రమ కబ్జాపై జిల్లా కలెక్టర్ దృష్టికి తన గోడును తెలియజేశారు. తిరుపతి వివరాల ప్రకారం, ఇప్పటికే తాను జూలై 14, 2025న ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు నంబరు %ూణ062/జు%/2025/00017 ద్వారా ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. ఫిర్యాదు అనంతరం తహసీల్దార్‌ను కలిసినప్పుడు వారు నిర్లక్ష్యంగా స్పందించి, పై అధికారులకు సమాధానం ఇస్తానని, ఇకపై తన వద్దకు రాకూడదని హేళన చేశారని ఆయన ఆరోపించారు. అనంతరం సీనియర్ ఆఫీసర్ అజీమ్‌ను సంప్రదించినా, ఆయన ఆర్ఐకి సమాచారం ఇచ్చానని తప్పించుకున్నారని తెలిపారు. ఆర్ఐ నీహారికను సంప్రదించగా, "మాకు సంబంధం లేదు, సమాధానం కలెక్టర్ ఆఫీసు నుంచే వస్తుంది" అని చెప్పారని ఆయన వెల్లడించారు. సంబంధిత అధికారులు కాలయాపన చేస్తూ సమస్యను తిప్పుకుంటున్నారని ఆరోపించిన తిరుపతి, పందిల్ల శికం సర్వే నంబరు 720/4లోని ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి, అక్రమ కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధి పనుల శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్





గోదావరిఖని (ఆకాంక్ష) : రామగుండం నగరంలో అభివృద్ధి శకానికి నాంది పలికేలా స్థానిక శాసన సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సోమవారం పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో చేపట్టనున్న భూగర్భ మురుగు నీటి కాలువలు, అదనపు తరగతి గదులు, రహదారులు, వైద్య సదుపాయాల అభివృద్ధి తదితర పనులకు ఆయన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), మున్సిపల్ కమిషనర్ జె. అరుణశ్రీతో కలిసి భూమిపూజ నిర్వహించి శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణి క్వార్టర్ల వెలుపల పేద, మధ్య, ధనిక వర్గాలు, రిటైర్డ్ కార్మికులు నివసిస్తున్న ప్రాంతాల్లో కనీస సదుపాయాల లోపాన్ని గుర్తించి వెంటనే నిధులు కేటాయించి వీధి దీపాలు, సిసి రోడ్లు, యూజీడి, నల్లా కనెక్షన్లు ఏర్పాటు చేయించామన్నారు. రాబోయే రోజుల్లో రామగుండం మరింత అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మార్కెట్ విస్తరణ దిశగా రహదారి విస్తరణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, రామగుండాన్ని ఉపాధి అవకాశాల కేంద్రంగా తీర్చిదిద్దడానికి కొత్త భారీ విద్యుత్ కర్మాగారాలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. విద్యా రంగంలో రూ.250 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం, పీజీ సెంటర్‌ను విశ్వవిద్యాలయ స్థాయికి పెంచే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే ఎంసీఏ, ఎంబీఏ కోర్సుల కోసం ప్రత్యేక భవనాలు నిర్మించామన్నారు. వైద్య రంగంలో సింగరేణి ఆసుపత్రిలో క్యాత్ ల్యాబ్ ఏర్పాటు చేయించి అత్యవసర హృద్రోగ చికిత్స సౌకర్యం అందుబాటులోకి తెచ్చామని, ప్రభుత్వ ఆసుపత్రిలో మరో రెండు భవన బ్లాకులు సిద్ధం చేస్తున్నామన్నారు. గోదావరిఖని%-%సెంటెనరీ కాలనీ మధ్య నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి రూ.20 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. అదనంగా బాలికల పాఠశాలలో డైనింగ్ హాల్, ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. తమ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తోందని రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ ఇంజినీర్లు, అధికారులు, మాజీ కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

# రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ పాలన హిట్లర్ పాలనలా

## - అభివృద్ధి కమీషన్ల కోసమే కట్టడాలను కూల్చివేస్తున్నారు

## - రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్








గోదావరిఖని (ఆకాంక్ష) : రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ పాలన నియంతృత్వాన్ని తలపిస్తోందని, ఆయన హిట్లర్ పాలన తరహాలో సాగుతోందని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ మండిపడ్డారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గోదావరిఖని చేపట్టిన బంద్ సందర్భంగా ఆయన తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ ప్రశ్నించే వారిపై కేసులు, అడిగితే కూల్చివేతలతో ప్రజలను భయపెడుతున్నారని ఆరోపించారు. అభివృద్ధి పేరిట కమీషన్ల కోసమే కట్టడాలను కూల్చివేస్తున్నారని విమర్శించారు. లక్ష్మీనగర్ ప్రాంతంలో చిన్న వ్యాపారులను బెదిరిస్తూ, బిఆర్ఎస్ చేపట్టిన బంద్ కార్యక్రమాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నారని ఆయన ఆరోపించారు. వ్యాపారులు బంద్‌లో పాల్గొంటే వారి భవనాల్లో మరో ఐదు షాపులు కూల్చేస్తామని బెదిరింపులకు పాల్పడటం అత్యంత దుర్మార్గమని చందర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. చిరు వ్యాపారులను రోడ్డుపైకి నెట్టడం ప్రభుత్వానికి తగిన పని కాదని ఆయన అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని గాంధీనగర్, లక్ష్మీనగర్, ఎన్టీపీసీ పరిసరాల్లో కూల్చివేసిన దుకాణాలకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని, వారికి ప్రత్యామ్నాయ స్థలాలు చూపించాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధి అనే నిబద్ధతతో ముందుగా ప్రజలకు సమాచారం ఇవ్వాల్సిన అవసరం ఉందని, కానీ మక్కాన్ సింగ్ పాలనలో ఇలాంటి జవాబుదారీతనం లేదని ఆయన విమర్శించారు. రామగుండంలో హిట్లర్ పాలన తరహాలో సాగుతున్న ఈ నిర్బంధ పాలనకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని చందర్ హెచ్చరించారు. చిన్న వ్యాపారుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని, వారితో అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. రామగుండం ప్రజల తరఫున ఈ పోరాటం కొనసాగుతుందని బిఆర్ఎస్ నేతలు ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గోపు అయిలయ్య యాదవ్, మాజీ కార్పొరేటర్లు గాధం విజయ, కల్వచర్ల కృష్ణ వేణీ, బాదె అంజలి, బోడ్డు రవీందర్, బోడ్డుపల్లి శ్రీనివాస్, ఆర్శనపల్లి శ్రీనివాస్, మేడి సదానందం, నూతి తిరుపతి, మేతుకు దేవరాజ్, సట్టు శ్రీనివాస్, ముద్దసాని సంధ్యా రెడ్డి, బుర్ర వెంకటేష్, వెంకటస్వామి, ఇరుగురాళ్ల శ్రావన్, రాజ్‌కుమార్, చింటూ, కిరణ్, జీ. రామారాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

## - కళాశాలలు బంద్ చేస్తున్నా ప్రభుత్వ మౌనం సరికాదని ఆగ్రహం

## - డిమాండ్ చేసిన ఏఐఎస్ఎఫ్





గోదావరిఖని (ఆకాంక్ష) : రాష్ట్రంలో వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయకపోవడం విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తోందని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) తీవ్రంగా మండిపడింది. ఈ నేపథ్యంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం గోదావరిఖని మార్కండేయ కాలనీ నుండి ప్రధాన చౌరస్తా వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ, మూడు విద్యాసంవత్సరాల నుండి ఫీజు బకాయిలు విడుదల కాకపోవడం వల్ల ప్రైవేట్ కళాశాలలు తరచూ బంద్ అవుతున్నాయని, దీనివల్ల విద్యార్థుల చదువులు తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయని విమర్శించారు. మొత్తం రూ.8 వేల కోట్లకు పైగా బకాయిలు పెండింగ్‌లో ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంజినీరింగ్ కళాశాలలు ఇప్పటికే సెప్టెంబర్ 15 నుంచి నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చాయని, విద్యార్థులు ఇప్పుడిప్పుడే తరగతులు ప్రారంభించుకున్న వేళ ఇలాంటి చర్యలు విద్యా ప్రగతికి తీవ్ర ఆటంకం కలిగిస్తాయని ప్రీతం ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో డిగ్రీ కళాశాలలు కూడా ఫీజు బకాయిల కారణంగా పరీక్షలను బహిష్కరించడంతో విద్యార్థులు పెద్ద ఎత్తున ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. సీఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్నప్పటికీ, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే కళాశాలల యాజమాన్యాలతో చర్చించి పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని, లేనిపక్షంలో విద్యార్థులను ఏకం చేసి మిలిటెంట్ ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ నిరసనలో ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి ఆజాద్, రామగుండం నగర అధ్యక్షులు మాతంగి సాగర్, మహంకాళి లిటిల్, జశ్వంత్, అభిషేక్, సజన్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ధర్నా...



మంథని(ఆకాంక్ష) : మంథని పట్టణంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు క్యాంప్ ఆఫీస్ ముందు సోమవారం అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ భారీగా ధర్నా చేపట్టారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ ధర్నా జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జి.జ్యోతి మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యను ప్రవేశపెట్టే నిర్ణయం అంగన్వాడీ కేంద్రాలను నిర్వీర్యం చేసే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రీ ప్రైమరీ విద్య అంగన్వాడీ కేంద్రాల ద్వారానే అందిస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి, ప్రీ ప్రైమరీకి కేటాయించిన బడ్జెట్‌ను అంగన్వాడీలకే మళ్లించాలని, తద్వారా ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కనీస వేతనం రూ. 18,000 ప్రకటించాలని, అంగన్వాడీ సిబ్బందిపై పెంచిన ఆన్లైన్ పని భారాన్ని తగ్గించాలని, ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఫోన్ ద్వారా స్పందించి, అంగన్వాడీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ధర్నాలో భూపాలపల్లి జిల్లా అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు సత్యవాణి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలు బి.వనజారాణి, సీఐటీయూ నాయకులు బి.గణేష్, శ్యామల, ఎస్.రామలక్ష్మి, శ్రీకళ, శాలిని, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి మండలంలో వికలాంగుల ధర్నా



గోదావరిఖని (ఆకాంక్ష) : పాలకుర్తి మండల ఎమ్మార్వో కార్యాలయం ఎదుట సోమవారం వికలాంగులు తమ సమస్యల పరిష్కారం కోసం ధర్నాకు దిగారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో మోసపోయామంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి పాలకుర్తి మండల బీజేపీ పూర్తి మద్దతు ప్రకటించింది. మండల బీజేపీ అధ్యక్షులు మేర్గు నరేష్ వికలాంగులతో కలిసి ధర్నాలో పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఎన్నికల సమయంలో వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్ పెంపు చేస్తామని అబద్ధపు హామీలు ఇచ్చి అమలు చేయకుండా ప్రభుత్వం వెనక్కి తగ్గింది. వికలాంగులను నిరాశలోకి నెట్టింది" అని విమర్శించారు. వికలాంగుల హక్కుల కోసం బీజేపీ ఎల్లప్పుడూ పోరాడుతుందని, వారి సంక్షేమం కోసం పూర్తి భరోసా ఇస్తుందని నరేష్ స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే వికలాంగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, వారికి సామాజిక భద్రత, ఉపాధి అవకాశాలు, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. "సబ్కా సాథ్ – సబ్కా వికాస్" అన్న నినాదంతో బీజేపీ ఎల్లప్పుడూ వికలాంగుల పక్షాన నిలుస్తుందని, వారి సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని మండల బీజేపీ అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రాజేందర్, విహెచ్పీఎస్ ఇన్‌చార్జి పూసాల శంకరయ్య, దుర్గం శంకరయ్య, మేకల మల్లయ్య, చంద్రయ్య, ఎరుకలి నరసయ్య, ఆకుల సత్యవతి, బైరి లక్ష్మి, రామ్ అక్క తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి తరపున జూబ్లీహిల్స్ ఉపఎన్నికల బరిలో విష్ణువర్ధన్ రెడ్డి...?






హైదరాబాద్(ఆకాంక్ష) : జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో ఎంఎల్‌ఎ కవిత తరపున అభ్యర్థిని బరిలోకి దించే అవకాశం ఉంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతో జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి సమావేశమయ్యారు. ఇద్దరు మధ్య దాదాపుగా అరగంటకు పైగా మంతనాలు సాగాయి. ఉపఎన్నికలో విష్ణును పోటీకి దించే యోచనలో కల్వకుంట్ల కవిత ఉన్నట్టు సమాచారం. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా దివంగత ఎంఎల్‌ఎ మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత పేరును దాదాపు ఖరారు చేసినట్లు తెలుస్తోంది. తెలంగాణ భవన్‌లో ఇటీవల జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ కార్యకర్తలతో కెటిఆర్ సమావేశమైన విషయం తెలిసిందే. సునీత పేరును ఫైనల్ చేసినట్లు సమాచారం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దింపాలని ఆ పార్టీ అధిష్ఠానం వ్యూహాత్మకంగా అడుగులు వేయాలని యోచిస్తోన్నట్టు విశ్వసనీయవర్గాల సమాచారం. ఇక్కడి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగుంట గోపినాథ్ అకాల మరణంతో ఉప ఎన్నిక జరగబోతున్న విషయం తెలిసిందే.

# పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసే కుట్ర

## -8700 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్‌లను విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్







గోదావరిఖని (ఆకాంక్ష) : రాష్ట్రంలో పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేయాలని రేవంత్ సర్కార్ కుట్రపూరిత విధానాలను అవలంబిస్తోందని ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ తీవ్రంగా విమర్శించారు. సోమవారం గోదావరిఖని మున్సిపల్ చౌరస్తా వద్ద ఏబీవీపీ టౌన్ ఇంచార్జ్ పిడుగు సిద్ధార్థ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు, పేద విద్యార్థులపై కాంగ్రెస్ సర్కార్ వ్యతిరేక విధానాలకు నిరసనగా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రాజశేఖర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన 8700 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కళాశాల యాజమాన్యాలు ఫీజుల కోసం ఒత్తిడి చేయడంతో పేద, బడుగు, బలహీన, దళిత, గిరిజన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉన్నత విద్యావంతులై సమస్యల పట్ల ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారని భావించి వారిని అణచివేయాలనే ఉద్దేశంతో సర్కార్ వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు కేవలం పత్రిక ప్రకటనల వరకే పరిమితమైపోయాయని, అమలులో మాత్రం ఏదీ జరగలేదని ఆయన విమర్శించారు. విద్యాసంస్థల్లో మత్తు పదార్థాలు, గంజాయి విస్తరిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, విద్యార్థుల భవిష్యత్తుపై చిత్తశుద్ధి లేకుండా సర్కార్ ప్రవర్తిస్తోందని మండిపడ్డారు. ఫీజులు అందక కొన్ని ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు తలుపులు మూయడం సర్కార్ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడమే విద్యారంగంపై రేవంత్ సర్కార్ నిర్లక్ష్యానికి నిదర్శనమని బండి రాజశేఖర్ పేర్కొన్నారు. ఇకనైనా ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేకపోతే రాష్ట్ర సచివాలయం ముట్టడించకుండా వదలమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు ఉదయ్, శివ, సందీప్, అఖిల్‌తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ యాక్షన్ ద్వారా మాత్రమే తెలంగాణ విమోచనం పొందింది

## - 17 సెప్టెంబరు విమోచన దినం ప్రాముఖ్యతను పిల్లల పాఠ్యాంశాల్లో చేర్చాలి

## - 'సెప్టెంబరు 17 ముమ్మాటికీ విమోచనే' అనేక పుస్తకాన్ని ఆవిష్కరించిన సీ.హెచ్ విద్యాసాగర్ రావు

హైదరాబాద్(ఆకాంక్ష) : భాస్కర యోగి రచించిన "సెప్టెంబర్ 17 %-% ముమ్మాటికీ విమోచనే" పుస్తకాన్నిమహారాష్ట్ర మాజీ గవర్నర్ శ్రీ సీహెచ్ విద్యాసాగర్ రావు ఆవిస్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు , శ్రీవర్ధన్ , తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ గవర్నర్ సీ. హెచ్ విద్యాసాగర్ రావు మాట్లాడుతూ 1998లో సెప్టెంబరు 17 తెలంగాణ విమోచన దినోత్సవం కోసం ఉద్యమాన్ని ప్రారంభించుకున్నాం. భారతీయ జనతా పార్టీ నాయకులందరూ ఈ కార్యక్రమాన్ని ప్రాణప్రదంగా భావించాలని నిర్ణయించుకున్నాం. అప్పుడు కొన్ని కార్యాలయాల్లో మాత్రమే పరిమితమవగా.. అనేక విషయాలపై చర్చించుకుని పెద్ద బహిరంగ సభ నిర్వహించడం జరిగింది.

ఆనాడు లాల్ కృష్ణ అద్వానీ ముఖ్య అతిథిగా విచ్చేసి, 120 కి పైగా స్వాతంత్ర సమర యోధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో 17 సెప్టెంబర్ అధికారికంగా తెలంగాణ, కర్ణాటక, మరాఠా భూభాగాల్లో ఘనంగా జరుపుకునే ప్రతిజ్ఞను మనం స్వీకరించుకున్నాం. తెలంగాణ విమోచన అనేది మన చరిత్రలో అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉండి కూడా మరుగున పడటం సమంజసం దు. అనేక సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ ఢిల్లీ నుంచి హైదరాబాద్ వరకు అనేక మంది నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంతో ఈ ఉద్యమాన్ని నడిపించారు. 17 సెప్టెంబరు విమోచన దినం ప్రాముఖ్యతను పిల్లల పాఠ్యాంశాల్లో ఈ చరిత్రను చేర్చాలి, కోమరం భీం, షోయబుల్లా ఖాన్ వంటి అనేకమంది మహనీయుల విగ్రహాలు హైదరాబాద్ నగరంలో ప్రతిష్ఠించాలనే డిమాండ్ తో ఉద్యమం కొనసాగింది. పార్టీలకు అతీతంగా నిజాం వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమం గొప్పగా సాగింది. అనేకమంది త్యాగాలు చేశారు. ఈ 17 సెప్టెంబర్ ను ఎందుకు జరుపుతున్నామన్న అనుమానాలకు సరైన సమాధానం భాస్కర్ యోగి గారు ఇచ్చిన చిన్న ఉదాహరణలో ఉంది. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసేటప్పుడు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అనేక మంది పాల్గొంటున్నారు. తరాలు మారుతుంటాయి, అయితే గత తరం ఇచ్చిన గొప్ప సంపదను మనం ముందుకు తీసుకుపోవాలి. 17 సెప్టెంబర్ పై కొంతమంది కుహనా లౌకిక వాదుల వాదనలను మనం అంగీకరించనక్కర్లేదు. ఆనాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి నేతృత్వంలో హైదరాబాద్ సంస్థానానికి విమోచనం జరిగింది. పోలీస్ యాక్షన్ ను సులభతరం చేయడానికి, గ్రామీణ స్త్రీ-పురుషులు,.. నిరక్షరాసులు కూడా నిజాం వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నారు. బ్రిటిష్ ప్రభుత్వాలు, నిజాం ప్రభుత్వంలో పోరాటం చేసినవారిని జైలులో ఉంచడానికి అనేక ప్రయత్నాలు చేశాయి. అండమాన్-నికోబార్‌లోని జైలు, నల్లమల ఫారెస్ట్‌లో, కాలాపానీలలో చాలా మంది పోరాటయోధులను ఉంచారు. హైదరాబాద్ 15 ఆగస్ట్ 1947 నుంచి 17 సెప్టెంబర్ 1948 వరకు నిజాం పాలన కింద ఉండగా, ఆ తర్వాత పోలీస్ యాక్షన్ ద్వారా మాత్రమే విమోచన పొందిందన్నారు.

# ప్రజా సమస్యలపై బిజెపి పోరుబాట



జనగాం, రఘునాథపల్లి, సెప్టెంబర్ 15 : రఘునాథపల్లి మండల కేంద్రంలోని ఖిలాషాపూర్ నుండి నిడిగొండ వరకు ఉన్న రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు గుంతల మయంగా మారింది . ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఉడుత రంజిత్ యాదవ్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి రోడ్డుకు ఆరు కోట్ల నిధులు కేటాయించి, శంకుస్థాపనకే పరిమితమైందని. రోడ్డు పనులు ఇంతవరకు ప్రారంభం కాలేదని అన్నారు. ప్రతిరోజు మాదారం నుండి 20 మందికి పైగా విద్యార్థులు ఖిలా షాపూర్ పాఠశాలకు ఇదే దారిలో వెళ్తుంటారు. కడియం శ్రీహరి ఇప్పటికైనా రోడ్డు పనులు ప్రారంభించేలా చూడాలని విద్యార్థులు,తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మాదారం బిజెపి బూత్ అధ్యక్షులు బాల్నే బిక్షపతి, కోట సమ్మయ్య, వల్లల శ్రీశైలం, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పాత్రికేయుడు కాశీపేట శ్రీకాంత్‌కు విశ్వ విభూషన్ జాతీయ పురస్కార అవార్డు

మంథని(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా మంథని మండలం మల్లారం గ్రామానికి చెందిన పాత్రికేయుడు, సామాజిక సేవకుడు కాశీపేట శ్రీకాంత్‌కు విశ్వ విభూషన్ జాతీయ పురస్కార అవార్డు లభించింది. సాహిత్యం, పత్రికా రంగం, సామాజిక సేవలో విశిష్టమైన కృషి చేసినందుకు ఈ అవార్డుతో సత్కరించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని శ్రీ రాజ్యలక్ష్మి కన్వెన్షన్ హాల్లో, శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్ ఆధ్వర్యంలో, తెలుగు వెలుగు సాహితీ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మశ్రీ పోలోజు రాజ్ కుమార్ నిర్వహించిన "శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం %-% 2025"లో భాగంగా జాతీయ పురస్కారాల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బతుకమ్మ తల్లి గ్రంథకర్త, సహస్ర మహోత్సవ సామ్రాట్, గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత, విశ్వ కళావిరాట్ డాక్టర్ శాంతి కృష్ణ చేతుల మీదుగా కాశీపేట శ్రీకాంత్‌కు అవార్డు ప్రదానం చేశారు. ఈ మహోత్సవంలో వివిధ రంగాలకు చెందిన 200 మందికి పైగా ప్రతిభావంతులు జాతీయ స్థాయి పురస్కారాలు అందుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింతగుట్ట దేవస్థానం పీఠాధిపతి వీరధర్మజ స్వామి, విశిష్ట అతిథులుగా సిద్ధిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడెం లింగమూర్తి, డాక్టర్ అప్పినపెల్లి భాస్కరాచార్యులు, డాక్టర్ వలబోజు మోహన్ రావు, అద్దంకి కృష్ణమాచార్యులు, హాస్య నటుడు ఆర్.ఎస్. నంద, సమాజ సేవకురాలు డాక్టర్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాశీపేట శ్రీకాంత్‌ను స్థానికులు, పాత్రికేయ వర్గాలు, సాహితీ వేదికలు అభినందనలు తెలియజేశాయి.

# ప్రైవేట్ మేనేజ్మెంట్ల అసోసియేషన్లు కాలేజీలు బంద్ పిలుపు కు బిజెపి సంపూర్ణ మద్దతు

## - బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు





హైదరాబాద్(ఆకాంక్ష): తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని కోరుతూ ప్రైవేట్ మేనేజ్మెంట్ల అసోసి యేషన్లు కాలేజీలు బంద్కు పిలుపు నిర్ణయానికి బిజెపి సంపూర్ణ మద్దతు తెలుపుతోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు తెలిపారు. సోమవారం ఒపార్టీ కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ కాలేజీలకు భారీగా బకాయిలు పెరగడంతో, ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితులు ఎదురయ్యాయి. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కాలేజీలు తాత్కాలికంగా మూసివేయాల్సిన పరిస్థితికి వచ్చాయి. ఇది రాష్ట్ర ప్రభుత్వ చర్య వల్ల ఏర్పడిన పరిస్థితి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయలు 8 వేల కోట్లు పైగా ఉన్నప్పటికీ, రెండేళ్లుగా ఒక్క పైసా కూడా విడుదల చేయడం లేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ లేకపోవడం వలన ప్రైవేట్ కాలేజీలు ప్రొఫెసర్లు, లెక్చరర్స్, టీచర్లకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం గత ఆరు నెలలుగా ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలతో మాట్లాడుతూ "మేమ త్వరలో పరిష్కారం చేస్తాం" అని చెప్పినా, ఇప్పటి వరకు ఎటువంటి స్పష్టమైన నిర్ణయం లేదా పెండింగ్ బకాయిలు విడుదల చేయలేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యాభరోసా కార్డులు ఇస్తామని వాగ్దానం చేసింది. కానీ ఈ వాగ్దానం ఇప్పటి వరకు అమలుకావడం లేదని విమర్శించారు.. విద్యా వ్యవస్థను కాపాడాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వం మీదే ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఉన్న వ్యవస్థ మరింత కూలిపోయే పరిస్థితికి లోనవుతోంది. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. రూ. 1000 కోట్లు నిధులు ఇస్తామని వాగ్దానం చేశారు. కాని రాష్ట్రంలో పరిస్థితి రిటైర్డ్ టీచర్లకు పెన్షన్లు కూడా ఇవ్వని పరిస్థితి దాపురించిందని దుయ్యబట్టారు.. భారతీయ జనతా పార్టీ ప్రైవేట్ మేనేజ్మెంట్స్ తీసుకున్న నిర్ణయాన్ని పూర్తిగా మద్దతు పలుకుతోంది. కొత్త యూనివర్సిటీలకు కనీసం భవన నిర్మాణాలు చేయకపోవడం సబబుకాదు. ఇప్పటికైనా అవసరమైన మేరకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. భారతీయ జనతా పార్టీ ఈ నిర్లక్ష్య ధోరణిని తీవ్రంగా ఖండిస్తోంది. విద్యా వ్యవస్థను కాపాడడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన బాధ్యత. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయల్ని వెంటనే విడుదల చేయాలని, కొత్త భవనాల నిర్మాణం వేగవంతం చేయాలని రామ చందర్ రావు డిమాండ్ చేసారు.

# మా ఎమ్మెల్యే పై అనుచిత వాక్యలు చేస్తే ఊరుకోం



జనగాం జిల్లా :- లింగాల గణపురం మండలం. (ఆకాంక్ష న్యూస్): లింగాల గణపురం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొల్లూరు శివకుమార్ ఆధ్వర్యంలో ప్రెస్మీట్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కీసర దిలీప్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మీద మాజీ ఎమ్మెల్యే రాజయ్య అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగింది అధికారం కోసం జనాలు అసహ్యించుకునేలా దిగజారి మాట్లాడు తున్నాడు గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆయన చేసిన నీతిమాలిన పనులకు ఏ పార్టీ నైతే భుజాన వేసుకున్నాడో ఆ పార్టీ నాయకత్వం తిరస్కరించి రాజకీయాలకు పనికిరాని పక్కన పెట్టిన విషయం గుర్తులేదా ప్రతిసారి మాట్లాడుతూ రాజీనామా చెయ్ అంటున్నావు గతంలో ఎమ్మెల్యే చాలా స్పష్టంగా చెప్పారు న్యాయస్థానంలో కేసు ఉంది నిజంగా ఎన్నికలే వస్తే నేను సిద్ధం అన్నారు ఇంకొక సారి ఎమ్మెల్యే పై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే మండలంలో ఎక్కడ తిరగకుండా కాంగ్రెస్ కార్యకర్తలు చేతుల్లో చెప్పు దెబ్బలు తింటావు అని హెచ్చరిస్తున్న అని అన్నారు మరియు మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ లింగాల గణపురం మండలం రైతుల పక్షాన కడియం శ్రీహరి గారికి వేలకోట్ల ధన్యవాదాలు మా మండలంలో అన్ని చెరువులు నింపడం మాకు సంతోషంగా ఉంది మాట ఇచ్చిన ప్రకారం అశ్వరావు పల్లి కురికాలువ ద్వారా జీడి కంటి దేవుడి చెరువు నింపడం వల్ల ఆ ఊరు ప్రజలు సంతోషిస్తున్నారు నాకు ఎమ్మెల్యేగా కడియం శ్రీహరి ఉండడం వల్లే మాకు ఈ పనులన్నీ సాధ్యమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 19 నుంచి 21 వరకు నిర్వహించే ఫోటో ఎక్స్పో వాల్ పోస్టరు రిలీజ్

**జనగాం, రఘునాథపల్లి, సెప్టెంబర్ 15 :** హైదరాబాదులో అక్టోబర్ 19 నుంచి 21 వరకు నిర్వహించే ఫోటో ఎక్స్పో వాల్ పోస్టర్ను రఘునాథపల్లి మండల ఫణి కిషోర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్ కొన్ని సతీష్ జిల్లా ఉపాధ్యక్షులు ముప్పిడి సాంబ మండల అధ్యక్షులు ఇట్టబోయిన వెంకటేష్ మండల ఉపాధ్యక్షులు చెవ్వ ఉపేందర్ ప్రధాన కార్యదర్శి మడి కంటి రమేష్ కోశాధికారి గంద్ర ప్రదీప్ ఆర్గనైజర్ ముసిపట్ల కిషోర్ కుమార్ మరియు పిట్టల మహేష్ బిర్రు సతీష్ తదితరులు పాల్గొన్నారు

# రామగుండం నవనగర నిర్మాణం ధ్యేయంగా పనిచేస్తున్నాం

## - ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్







కోల్‌సిటి (గోదావరిఖని),(ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 15 : రామగుండం నగరం నవ నిర్మాణమే ధ్యేయంగా పని చేస్తున్నామని స్థానిక శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సోమవారం ఆయన శంఖు స్థాపన చేశారు. ట్రాన్స్‌ఫర్ డ్యూటి నిధులు రూ.186.50 లక్షలతో ఆర్‌టిసి కాలనీ, కెసిఆర్ కాలనీ, పద్మావతి కాలనీ, ఆర్‌కె గార్డెన్స్ ఏరియా, మార్కండేయ కాలనీ, దుర్గానగర్, భవానీనగర్ ప్రాంతాల్లో చేపట్టనున్న భూగర్భ మురుగు నీటి కాలువల నిర్మాణ పనులకు ఆడ్డగుంటపల్లిలో, ట్రాన్స్ ఫర్ డ్యూటి నిధులు రూ.197.00 లక్షలతో రాజీవ్ నగర్, సంతోష్ నగర్, ఇందిరానగర్, న్యూ మారేడుపాక, విట్టల్‌నగర్, భీముని పట్నం, మేడిపల్లి, ఆటో నగర్, గోపాల్‌నగర్‌లలో చేపట్టనున్న భూగర్భ మురుగు నీటి కాలువల నిర్మాణ పనులకు యైటింక్ లైన్ కాలనీలో, జిల్లా నిధులు 100.00 లక్షలతో అదనపు తరగతి గదుల నిర్మాణంలో మిగిలిపోయిన పనులు పూర్తి చేసే పనులకు అశోక్ నగర్ (గోదావరిఖని) బాలికల పాటశాలలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామ గుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్‌ఎసి) జె.అరుణ శ్రీ తో కలిసి భూమి పూజ నిర్వహించి శిలా ఫలకాలను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ సింగరేణి క్వార్టర్ల ఏరియా సంబందం లేకుండా పేద, మధ్య, ధనిక వర్గాల వారు, రిటైర్డ్ కార్మికులు ఎక్కువగా నివసిస్తున్న మార్కండేయ కాలనీ ప్రాంతంలో కనీస సదుపాయాలు లేని విషయం గుర్తించి ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే ప్రభుత్వం ద్వారా అవసరమైన నిధులు మంజూరు చేయించి వీధి వీధికి యుజిడి, సిసి రోడ్లు, నల్లా కనెక్షన్లు , వీధి దీపాలు ఏర్పాటు చేయించడానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. రామగుండం నగరంలో మార్కెట్ పెంచడమే ధ్యేయంగా రోడ్ల విస్తరణ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. రామగుండంను ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే నగరంగా తీర్చి దిద్దడానికి కొత్తగా భారీ విద్యుత్ కర్మాగారాల ఏర్పాటు చేయడం జరగనుందని అన్నారు. విద్యాకేంద్రంగా తీర్చిదిద్దాడానికి వైద్య, నర్సింగ్ కళాశాలలను అభివృద్ధి చేస్తుండడంతో పాటు రూ 250 కోట్లతో ఇంటిగ్రే టెడ్ పాట శాల నిర్మాణం, పిజి సెంటర్‌ను విశ్వ విద్యాలయ స్థాయికి పెంచే విధంగా ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఎంసిఎ, ఎంబిఎ కోర్సుల కొరకు ప్రత్యేక భవనాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. సింగరేణి ఆసుపత్రిలో క్యాత్ లాబ్ ఏర్పాటు చేయించి హృద్రోగ చికిత్స కోసం అత్యవసర పరిస్థితుల్లో ఇతర ప్రాంతాలకు వెల్ల వలసిన అవసరం లేకుండా ఇక్కడే వైద్య చికిత్స అందరికీ అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. అందరికీ అన్ని రకాల వ్యాధులకు వైద్యం అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రి లో మరో రెండు భవన బ్లాకులు సిద్దం చేయిస్తున్నామని అన్నారు. గోదావరి ఖని నుండి సెంటెనరీ కాలనీ వరకు నాలుగు వరసల రహదారి నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తయిందని అన్నారు. సుమారు రూ 20 కోట్లు వెచ్చించి ఈ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. బాలికల పాటశాలలో విద్యార్థులకు అవసరమైన డైనింగ్ హాల్ తో పాటు ప్లే గ్రౌండ్ కూడా అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. తమ ప్రభుత్వం ప్రజల కిచ్చిన హామీలను అన్నీ తీరుస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ డిఇలు షాభాజ్, శాంతి స్వరూప్, జమీల్, ఎఇలు మీర్, సానిటరీ ఇన్స్ పెక్టర్ సంపత్, రామగుండం ఎంఇఓ జింక మల్లేశం, తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, శంకర్ నాయక్, సాగంటి శంకర్, కొలిపాక సుజాత, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, మెప్మా టిఎంసి మౌనిక, సిఓలు ఊర్మిళ, శ్వేత, శమంత, బాలికల పాటశాల అధ్యాపక సిబ్బంది, నాయకులు, విద్యార్థులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం



## బాదం తొక్కతో తినాలా? తొక్క తీసేయాలా? ఆరోగ్య నిపుణులు చెప్పే అసలు నిజం ఇదే!

బాదంపప్పు పేరు వినగానే కొంతమందికి ఎక్కడ లేని ఎనర్జీ వస్తుంది. బాదంపప్పు డ్రై ఫ్రూట్స్ లో రారాజుగా పిలవబడుతుంది. రోజూ కొన్ని బాదం పప్పులను తినడం వల్ల మన శరీరం, మెదడు ఎంతో చురుగ్గా పనిచేస్తాయని నిపుణులు తరచుగా చెబుతుంటారు. చాలామందికి ఉదయాన్నే నానబెట్టిన బాదం తినే అలవాటు ఉంటుంది. అయితే ఇక్కడే ఒక పెద్ద సందేహం తలెత్తుతుంది. బాదం పప్పును తొక్కతో పాటు తినాలా, లేక తొక్క తీసి తినాలా? ఈ విషయంలో ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు చూద్దాం.

తొక్కతో తింటే లాభాలేంటి? బాదం పప్పులోనే కాదు, దాని తొక్కలో కూడా అమోఘమైన పోషకాలు దాగి ఉన్నాయి. బాదం పప్పులో ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్ ఈ, ఫైబర్ వంటివి పుష్కలంగా ఉంటాయి. అయితే బాదం తొక్క ఒక శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ల కవచంలా పనిచేస్తుంది. ఈ యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో పేరుకుపోయే ఫ్రీ రాడికల్స్ అనే హానికరమైన కణాలపై పోరాటం చేస్తాయి. దీంతో క్యాన్సర్ వంటి అనేక ప్రమాదకరమైన పెద్ద వ్యాధుల ముప్పును తగ్గిస్తాయి. అంతేకాకుండా తొక్కతో పాటు బాదం తినడం వల్ల శరీరానికి అదనపు ఫైబర్ అందుతుంది. ఇది మన జీర్ణవ్యవస్థను శుభ్రపరచడమే కాకుండా, మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరిచి, పేగుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. కాబట్టి ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేని, సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్న వ్యక్తులు బాదంను తొక్కతో పాటు తినడమే మంచిది. తొక్క తీసేయడం ఎప్పుడు మంచిది? నాణేనికి మరోవైపు ఉన్నట్లే కొందరికి బాదం తొక్క ప్రయోజనకరం కాకపోవచ్చు. ముఖ్యంగా జీర్ణవ్యవస్థ బలహీనంగా ఉన్నవారికి బాదం తొక్కను అరిగించుకోవడం కష్టంగా ఉంటుంది. ఇలాంటి వాళ్లు తొక్కతో తింటే గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఎదుర్కోవచ్చు. బాదం తొక్కలో టానిన్ అనే ఒక రసాయన సమ్మేళనం ఉంటుంది. ఇది బాదంలోని పోషకాలను మన శరీరం పూర్తిగా గ్రహించకుండా కొంతమేర అడ్డుకుంటుంది. బాదం పప్పును రాత్రంతా నానబెట్టి, ఉదయాన్నే దాని తొక్కను తీసివేసినప్పుడు ఈ టానిన్ కూడా తొలగిపోతుంది. దీనివల్ల బాదంలోని ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్ మన శరీరానికి సంపూర్ణంగా అందుతాయి. అందువల్ల చిన్నపిల్లలు, వృద్ధులు, జీర్ణ సంబంధిత సమస్యలతో బాధపడేవారు బాదం తొక్కను తీసివేసి తినడం ఉత్తమమైన పద్ధతి.

## కేరళ స్పెషల్ బెల్లం అప్పాలు..రుచి అమోఘం..ఎలా చేసుకోవాలంటే

బెల్లం, బియ్యం పిండి, నెయ్యి వంటి సహజ పదార్థాలతో తయారుచేసే ఈ అప్పాలు శారీరక శక్తిని పెంచి, జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ఈ అప్పాలు బయట క్రిస్పీగా, లోపల మెత్తగా ఉండి ఒక ప్రత్యేకమైన రుచిని కలిగి ఉంటాయి. బెల్లం అప్పాలు తయారుచేయడం కొంచెం శ్రమతో కూడిన పని అయినా, వాటి రుచి ముందు ఆ శ్రమ ఏ మాత్రం లెక్కలోకి రాదు. అయితే ఈసారి కొంచెం ఢిఫరెంట్ గా కేరళ స్టైయిల్ లో టేస్టీ బెల్లం అప్పాలు తయారుచేయడానికి కావాల్సిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

బెల్లం అప్పాలు తయారీకి కావాల్సిన పదార్థాలు బియ్యం - 1 కప్పు ఉడికించిన అన్నం - పావు కప్పు తురిమిన కొబ్బరి - పావు కప్పు జీలకర్ర - 1 టీస్పూన్ నీళ్ళు-సరిపడా బెల్లం పొడి - 1 కప్పు నెయ్యి - 1 టేబుల్స్పూన్ ఉప్పు - పావు టీస్పూన్ యాలకుల పొడి - పావు టీస్పూన్ వంటసోడా - పావు టీస్పూన్ కొబ్బరి నూనె - 1 టేబుల్ స్పూన్.



బెల్లం అప్పాలు తయారీ విధానం -బెల్లం అప్పాలు తయారీ కోసం ముందుగా ఓ పెద్ద గిన్నె తీసుకొని అందులో బియ్యం వేసి నీళ్లు పోసి శుభ్రంగా కడిగి నీళ్లు పోసి కనీసం 5 గంటలు నానబెట్టుకోవాలి. తర్వాత మిక్సీ జార్ లో నానబెట్టినబియ్యంతో పాటు ఉడికిన అన్నం, జీలకర్ర, కొబ్బరి తురుము, కొద్దిగా నీళ్లు పోసుకొని మెత్తగా గ్రైండ్ చేసుకొని -తర్వాత స్టవ్ మీద కడాయి పెట్టి అందులో బెల్లం తరుము, నీళ్లు పోసి కరిగిన తర్వాత కొంతసేపు మరిగించి స్టవ్ ఆఫ్ చేసి చల్లారనివ్వాలి. -తర్వాత వేరే పాన్ ని స్టవ్ మీద పెట్టి అందులో నెయ్యి, తరగిన కొబ్బరి ముక్కలు వేసి గోల్డెన్ బ్రౌన్ కలర్ లోకి వచ్చేదాకా వేయించుకోవాలి. -బెల్లం పాకం చల్లబడిన తర్వాత దానిని వడకట్టి ముందుగా గ్రైండ్ చేసి పెట్టుకున్న పిండి మిశ్రమంలో కలుపుకోవాలి. ఇందులోనే ఉప్పు, యాలకల పొడి, వంటసోడా వేసి బాగా కలుపుకున్నాక నెయ్యిలో వేయించిన కొబ్బరి ముక్కలు కూడా వేసి కలుపుకోవాలి. తర్వాత స్టవ్ మీద లోతైన బాండీ పెట్టి అందులో కొద్దిగా కొబ్బరి నూనె వేసి నూనె వేడయ్యిక అందులో ఒకటిన్నర గరిట పిండి మిశ్రమం వేసి దానిమీద మూతపెట్టి 5 నిమిషాలు ఉడికించుకోవాలి. -తర్వాత మూతతీసి తిరగేసి రెండో వైపు కూడా గోల్డెన్ బ్రౌన్ కలర్ వచ్చేదాకా ఉడికించుకోవాలి. పిండిమొత్తాన్ని ఇలా ఒక్కొక్కటిగా చేసుకోవాలి. అంతే బెల్లం అప్పాలు రెడీ.




## సెలబ్రిటీల ఫేవరెట్ ధం ఇడ్లీ..అదిరిపోయే రుచి..ఇంట్లో ఈజీగా ఎలా చేసుకోవాలంటే



భారతీయ బ్రేక్ ఫాస్ట్ లిస్ట్ లో ఇడ్లీకి ఒక ప్రత్యేక స్థానం ఉంది. తేలికగా జీర్ణమవ్వడం, ఆవిరిపై ఉడకడం,నూనె లేకుండా తయారవ్వడం వంటి కారణాల వల్ల ఇది ఆరోగ్యకరమైన అల్పాహారంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. అయితే రోజూ తినే సాధారణ ఇడ్లీకి భిన్నంగా, సరికొత్త రుచితో, మరింత పోషకాలతో నిండిన ఒక అద్భుతమైన వంటకం ఉంది. అదే ధం ఇడ్లీ. ధం అనే పదం వినగానే మనకు బిర్యానీ గుర్తొస్తుంది. అయితే ధం ఇడ్లీ మాత్రం కొద్దిమందికి మాత్రమే తెలిసిన వంటకం. ధం ఇడ్లీ కేవలం అల్పాహారం మాత్రమే కాదు, ఒక సంపూర్ణ భోజనంగా కూడా తినవచ్చు. దీనికి ప్రత్యేకంగా సైడ్ డిష్ లు కూడా అవసరం లేదు. ధం ఇడ్లీ అనేది సంప్రదాయ ఇడ్లీకి ఆధునికతను, అదనపు రుచిని, పోషకాలను జోడించే ఒక అద్భుతమైన వంటకం. ఇది పిల్లల నుండి పెద్దల వరకు అందరినీ ఆకట్టుకుంటుంది. ఉదయం అల్పాహారంగా, మధ్యాహ్నం భోజనంగా లేదా రాత్రి తేలికపాటి డిన్నర్ గా కూడా ఇది బాగుంటుంది. చాలామంది సెలబ్రీలు దీన్ని బ్రేక్ ఫాస్ట్ లోకి ఇష్టపడుతుంతారు. టాలీవుడ్ హీరోయిన్ వర్ష బొల్లమ్మ ఓ ఇంటర్వ్యూలో హీరో నితిన్ ఇంట్లో ఉండే వంటమనిషి చేసే ధం ఇడ్లీని తాను షూటింగ్ స్పాట్స్ లో తినేదాన్నని అది తనకు భలే నచ్చుతుందని కూడా చెప్పారు. సెలబ్రిటీలు సైతం మెచ్చే ధం ఇడ్లీ ఎలా తయారుచేసుకోవాలో ఇక్కడ చూడండి.

ధం ఇడ్లీ తయారీకి కావాల్సిన పదార్థాలు -4 ఇడ్లీ -4 గరిటల సాంబార్ -1 టేబుల్ స్పూన్ నెయ్యి -1 టేబుల్ స్పూన్ కందిపొడి -2 వడలు -1 టేబుల్ స్పూన్ మామిడికాయ పచ్చడి

ధం ఇడ్లీ తయారీ విధానం -ముందుగా ఉడికించి చల్లారిన ఇడ్లీలను చిన్న చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి.

-తర్వాత వడలను కొంచెం పెద్ద పెద్ద ముక్కలుగా తుంచుకోండి. -తర్వాత స్టవ్ మీద అడుగు మందంగా ఉండే కడాయి లేదా గిన్నె పెట్టి అందులో సాంబార్ పోయండి. ఇందులోనే కట్ చేసిన ఇడ్లీ, వడ ముక్కలు, మామిడికాయ పచ్చడి, కందిపొడి,నెయ్యి వేసి మీడియం మంట మీద కలుపుతూ ఉడకనివ్వాలి. -5-6 నిమిషాల తర్వాత సాంబార్ చిక్కగా ఉంది అనిపిస్తే ఒకటిన్నర కప్పు నీళ్లను కొద్ది కొద్దిగా పోసుకుంటూ గరిటతో ఇడ్లీ, వడ ముక్కలను మెదిపినట్లు చేస్తుండండి. -2-3 పొంగులు వచ్చాక అందులో 1 టేబుల్ స్పూన్ నెయ్యి, కొద్దిగా కొత్తిమీర తరుగు వేసి కలిపి స్టవ్ ఆఫ్ చేసేయండి. అంతే ధం ఇడ్లీ రెడీ.

## బియ్యం,అటుకులు అక్కర్లేదు.. శనగలు,బొబ్బర్లతో హై ప్రొటీన్ దోశ.. రుచితో పాటే ఆరోగ్యం..ఎలా చేసుకోవాలంటే



ప్రతిరోజూ అవే ఇడ్లీలు, దోశలు తిని విసుగెత్తి పోయారా? ఉదయాన్నే ఆరోగ్యకరమైన, రోజంతా మిమ్మల్ని ఉత్సాహంగా ఉంచే బ్రేక్ ఫాస్ట్ కోసం చూస్తున్నారా? అయితే ఒక్కసారి హై ప్రోటీన్ దోశ ట్రై చేయండి. కేవలం రుచిలోనే కాదు, పోషకాల విషయంలోనూ ఇది ఒక ఖజానా. పప్పుధాన్యాలు, శెన గలు, క్వినోవా వంటి సూపర్ ఫుడ్స్ కలయికతో తయారైన ఈ దోశ పిల్లల నుండి పెద్దల వరకు అందరికీ సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తుంది. సాధారణంగా మనం బియ్యం, మినపప్పుతో దోశలు వేసుకుంటాం. కానీ ఈ దోశలో శనగలు, పెసలు, కందులు, బొబ్బర్లు, క్వినోవా వంటి ఎన్నో బలవర్ధకమైన పదార్థాలను వాడుతున్నాం. ఈ హై ప్రొటీన్ దోశను ఎలా తయారుచేసుకోవాలో ఇక్కడ చూడండి.

**హై ప్రొటీన్ దోశ తయారీకి కావాల్సిన పదార్థాలు**

నల్ల శనగలు-1 కప్పు తెల్ల శనగలు- 1 కప్పు మినపప్పు- 1 కప్పు పెసలు- 1కప్పు ఎర్ర కందిపప్పు- 1కప్పు బొబ్బర్లు(అలసందలు)-1 కప్పు క్వినోవా-2 కప్పులు సగ్గుబియ్యం- 2 టేబుల్ స్పూన్లు మెంతులు- 2 టీస్పూన్లు.

తయారీ విధానం -హై ప్రొటీన్ దోశ తయారీకోసం ముందుగా ఒక పెద్ద బౌల్ తీసుకొని అందులో నల్ల శనగలు, తెల్ల శెనగలు, మినపప్పు, పెసలు, అలసందలు, క్వినోవా, ఎర్రయ కందిపప్పు వేసి నీళ్లు పోసి శుభ్రంగా కడగండి. శుభ్రంగా కడిగిన తర్వాత నీళ్లు పోసి రాత్రంతా నానబెట్టాలి. ఇదే సమయంలో ఓ చిన్న బౌల్ లో సగ్గుబియ్యం కూడా వేసి నానబెట్టండి, ఇంకో బౌల్ లో మెంతులు వేసి నీళ్లు పోసి నానబెట్టండి . -రాత్రంతా నానబెట్టిన వీటన్నింటినీ ఉదయాన్నే నీటిని వంపేసి అన్నింటినీ కలిపి మెత్తటి పిండిలా గ్రైండ్ చేసుకోవాలి. -ఇప్పుడు ఈ పిండిని చేత్తో బాగా కలిపి వాతావరణాన్ని బట్టి 8-10 గంటల పాటు పులియబెట్టాలి. చేత్తో కలపడం వల్ల పిండి సహజంగా, చక్కగా పులిసి దోశలు మెత్తగా, రుచిగా వస్తాయి. -దోశలు వేసుకునే ముందు కావలసినంత పిండిలో కొద్దిగా ఉప్పు వేసి కలపాలి. -స్టవ్ మీద దోశ పెసం పెట్టి వేడిగా ఉన్న పెనంపై నూనె రాసి, పలుచగా దోశలు వేసుకుని, రెండు వైపులా బంగారు రంగు వచ్చేవరకు కాల్చుకోవాలి. అంతే పోషకాలతో నిండిన వేడివేడి దోశలు రెడీ. వీటిని పల్లీల చట్నీ లేదా ఘాటైన అల్లం చట్నీతో తింటుంటే ఆ రుచే అమోఘం.

# సినిమా న్యూస్




## రాజాసాబ్ అందుకేనా అంత వరకూ!




రాజాసాబ్- అసలు రంగు ఇప్పుడిప్పుడే బయట పడుతుందా? రిలీజ్ విషయంలో ఇంతకాలం జరిగిందంతా ఓ దోబూచులాటేనా? అంటే అవుననే అనాలేమో. ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా ది రాజాసాబ్ పట్టాలెక్కిన సంగతి తెలిసిందే. రిలీజ్ విషయంలో గత ఏడాది జరిగిన ప్రచారం పక్కన బెడితే? 2025 లో ఏ రేంజ్ లో ప్రచారం జరిగిందో తెలిసిందే. జనవరి నుంచి సినిమా రిలీజ్ అవుతుంది? అనే ప్రచారం మొదలైంది. సంక్రాంతి సీజన్ పోయిన తర్వాత మార్చి రిలీజ్ అన్నారు. అక్కడ నుంచి ఏప్రిల్ , మే నెలలు కూడా తెరపైకి వచ్చాయి. ఇదంతా చూసి చిత్రీకరణ పూర్తయినా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జాప్యం కారణంగానే రిలీజ్ వాయిదా పడుతుందన్నది జనాల్లోకి వెళ్లిపోయింది. అందుకు తగ్గట్టు యూనిట్ కూడా అంతే తెలివిగా వ్యవహ రించింది. సినిమాపై బజ్ ఎక్కడా తగ్గకుండా జరిగిన ప్రచారాన్ని అలాగే వదిలేసారు. ఏనాడు రిలీజ్ ప్రచారాన్ని ఖండించలేదు. సినిమా గురించి రాస్తే ఆదో ప్రచారంగా భావించారు. జనాల్లో నలుగుతోన్న ప్రచారాన్ని ఖండించి ఆపేయడం ఎందుకు అనుకున్నారో? ఏమో గానీ రిలీజ్ ప్రచారాన్ని ఏనాడు ఖండించలేదు. ఆ తర్వాత ఆగస్టు..దసరా అంటూ తెరపైకి రాగా? ఈసారి మాత్రం డిసెంబర్ లో రిలీజ్ పక్కా అని అధికా రికంగా ప్రకటనిచ్చారు. కానీ కొన్ని రోజులకే డిసెంబర్ లో కష్టమంటూ తేల్చేసారు. కొత్తగా జనవరి రిలీజ్ అంటూ మరో ప్రచారం జరుగుతోంది. దీంతో మరోసారి షూటింగ్ డిలే కారణమే తెరపైకి వస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన కొత్త షెడ్యూల్ ఈనెల 18 నుంచి కేరళలో మొదలవుతుంది. అక్కడ ప్రభాస్ పై ఓ పాట చిత్రీకరించనున్నారు. దీంతో షూటింగ్ పూర్తవుతుందనుకుంటున్నారా? అబ్బే అదేం కాదు. అనంతరం గ్రీస్ లో మరో షెడ్యూల్ నిర్వహిస్తారు. ఈ రెండు సన్నివేశాల్ని బట్టి అర్దమైంది ఏంటంటే? సినిమా షూటింగ్ చాలా నెమ్మదిగానే జరుగుతోందని క్లారిటీ వస్తోంది. అయితే మధ్యలో కార్మికుల సమ్మె కారణంగా షూటింగ్ కొన్ని రోజుల పాటు షూటింగ్ నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో కొంత జాప్యం జరిగింది. ఆ కారణంగానే జనవరి కి రిలీజ్ వాయిదా పడిందన్న మాట అంతే బలంగా వినిపిస్తోంది.

## ఇస్మార్ట్ బ్యూటీ బ్యాడ్ లక్ అంటే ఇదే..!



ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ బ్యాడ్ లక్ కి కేరాఫ్ అడ్రస్ గా మారింది. గల్లా అశోక్ తో హీరో సినిమా చేసిన తర్వాత టాలీవుడ్ కి గ్యాప్ ఇచ్చింది అమ్మడు. ఐతే నాలుగేళ్లుగా సెట్స్ మీద ఉన్న హరి హర వీరమల్లు సినిమాతో సర్ ప్రైజ్ చేసింది నిధి అగర్వాల్. ఆ సినిమాలో పంచమి రోల్ లో నటించిన నిధి సినిమా రిలీజ్ ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పాల్గొన్నది. ఐతే బ్యాడ్ లక్ ఏంటంటే ఆ సినిమా కోసం అంత ఎఫర్ట్ పెట్టిన నిధికి ఆశించిన స్థాయిలో ఫలితం రాలేదు.ప్రస్తుతం ప్రభాస్ తో రాజా సాబ్ సినిమాలో నటిస్తుంది నిధి అగర్వాల్. ఆ సినిమాలో నిధితో పాటు మాళవిక మోహనన్ కూడా నటిస్తుంది. నిధి అగర్వాల్ కి అయితే రాజా సాబ్ రిజల్ట్ తన కెరీర్ ని డిసైడ్ చేస్తుంది. ఐతే రాజా సాబ్ సినిమా కన్నా ముందు లేటెస్ట్ సూపర్ హిట్ మూవీ మిరాయ్ లో నిధి ఒక స్పెషల్ సాంగ్ చేసింది. బ్యాడ్ లక్ ఏంటంటే సినిమా ఫ్లోకి అడ్డొస్తుందని దాన్ని ట్రిం చేసేశారు మేకర్స్. మిరాయ్ లో నిధి అగర్వాల్ సాంగ్ ఉంది అన్న లీక్ కూడా బయటకు రాలేదు. అలా థియేటర్ లో సర్ ప్రైజ్ చేద్దామని అనుకున్నారు. నిధి కూడా ఈ సాంగ్ తన ఫ్యాన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుందని ఆశపడింది. కానీ సినిమాలో సాంగ్ మిస్ అయ్యిందని తెలిసి అప్సెట్ అయ్యింది. అంతేకాదు సినిమా సూపర్ హిట్ టాక్ తెచ్చుకోవడంతో అర్రెర్ ఒక సూపర్ హిట్ సినిమాలో తన సాంగ్ లేకుండా పోయిందే అని ఫీల్ అవుతుంది. డైరెక్టర్ కార్తీక్ ని నిధి సాంగ్ గురించి అడిగితే అది పార్ట్ 2 లో పెడతామని అంటున్నాడు. ఐతే మిరాయ్ 2 అంటే అది ఇప్పుడప్పుడే అయ్యే పని కాదు. తేజ సజ్జ మిరాయ్ తర్వాత జాంబి రెడ్డి 2 చేసాడట. అది కూడా పీపుల్ మీడియా నిర్మిస్తుంది. మరోపక్క కార్తీక్ మెగా 158 సినిమా చేస్తున్నాడు. అంటే ఆ సినిమాను బాబీ డైరెక్ట్ చేస్తుంటే కార్తీక్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నాడు. సో తేజ, కార్తీక్ ఇద్దరు తాము కమిటైన సినిమాలు పూర్తి చేసుకుని వచ్చాక మిరాయ్ 2 చేసే ఛాన్స్ ఉంటుంది. తప్పకుండా మిరాయ్ 2 వస్తే మరో లెవెల్ అనిపిస్తుంది. మరి అందులో అయినా నిధి సాంగ్ ఉంటుందా లేదా అసలకే ఎత్తేస్తారా అన్నది చూడాలి. సినిమాలో లేకపోయినా సాంగ్ ని యూట్యూబ్ లో రిలీజ్ చేయాలని నిధి అగర్వాల్ ఫ్యాన్స్ కోరుతున్నారు.

## స్పీడున్నోడు హీరోయిన్ బేబి బంప్ ఫోజులు



హిందీ సీరియళ్లతో ఓ వెలుగు వెలిగిన నటి సోనారికా బదోరియా. జాదూగాడు చిత్రంతో టాలీవుడ్ కి పరిచయ మైంది. స్పీడున్నోడు చిత్రంలో బెల్లంకొండ శ్రీను సరసన నటించింది. ఆ తర్వాత ఈడోరకం ఆడోరకం సినిమాలోను తన అందచందాలతో ఆకర్షిం చింది. అటు హిందీ సిని మాలు, సీరియళ్లతోను సోనారికా బదోరియా కెరీర్ జర్నీ ఆసక్తికరంగా సాగుతోంది. ఇటీవల వెబ్ సిరీస్ లలోను నటిస్తోంది. -దేవోన్‌కే దేవ్ మహాదేవ్- అనే హిందీ సిరీస్‌లో పార్వ తిగా పేరు తెచ్చుకున్న సోనారికా భడోరియా ఫిబ్రవరి 2024లో వ్యాపార వేత్త వికాస్ పరాశర్ ని వివాహం చేసుకుంది. ఈ జంట ఇప్పుడు తల్లిదండ్రు లు అవుతున్నారు. వికాస్ – సోనారికా పెళ్లికి ముందు చాలా కాలంగా సంబంధం లో ఉన్నారు. ఈ జంట వారి సన్నిహిత కుటుంబం, స్నేహితుల సమక్షంలో సింపుల్ గా పెళ్లి చేసుకున్నారు. వివాహం తర్వాత సోనారికా నటనకు బ్రేక్ ఇచ్చింది. ఇటీవల టీవీ ప్రాజెక్టులకు దూరంగా ఉంది. సోనారికా బధోరియా 2011లో -తుమ్ దేనా సాత్ మేరా అనే షోతో టెలివిజన్ రంగంలోకి అడుగుపెట్టింది. కానీ దేవోన్ కే దేవ్... మహాదేవ్ అనే షోలో దేవత పార్వతి పాత్రలో అద్భుత నటనతో గొప్ప గుర్తింపు తెచ్చుకుంది. పార్వతీదేవి అంటే ప్రజలు సోనారికనే చూపించేంతగా ఫేమస్ అయింది. సినీరంగంలో కొనసాగుతూనే బుల్లితెరపైనా రాణించింది బదోరిక. పృథ్వీ వల్లభ్, దస్తాన్-ఎ-మొహబ్బత్ సలీం అనార్కలి, ఇష్క్ మే మార్జావాన్ లాంటి సీరియళ్లతో టీవీ రంగంలో పాపులరైంది.

## పెళ్ళైనా తగ్గని జోరు.. ఈ హీరోయిన్స్ రేంజ్ మామూలుగా లేదుగా!



సాధారణంగా హీరోయిన్స్ కి ఇండస్ట్రీలో లైఫ్ టైం చాలా తక్కువగా ఉంటుంది. అందుకే దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలని ప్రయత్నం చేస్తూ ఉంటారు. ఇకపోతే ఇండస్ట్రీలో అవకాశాలు అందరికీ ఒకే రేంజిలో లభిస్తాయా అంటే చెప్పలేని పరిస్థితి. కొంతమంది పెళ్లయి.. పిల్లలు ఉన్నా అదే రేంజ్ లో హీరోయిన్ గా అలరిస్తూ దూసుకుపోతే.. మరికొంతమంది ఒకటో రెండో ఫ్లాపులు పడ్డాయి అంటే వారు ఎంత తోపు హీరోయిన్లు అయినా సరే అవకాశాలు రావు. ఇంకొంతమందికి పెళ్లయితే చాలు అవకాశాలు లేకుండా పోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ ఇప్పుడు మాత్రం కొంతమంది హీరోయిన్లు పెళ్లయిన తర్వాత మరింత జోరు పెంచారు అనే చెప్పాలి. వరుస సినిమాలు ప్రకటిస్తూ అభిమానులను సైతం సంతోషపరుస్తున్నారు. ఇకపోతే పెళ్లయిన తర్వాత జోరు పెంచిన ఆ హీరోయిన్స్ ఎవరు అనే విషయానికొస్తే.. కాజల్ అగర్వాల్.. 'చందమామ' సినిమాతో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. అతి తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ గా పేరు సొంతం చేసుకుంది. తన అందం, నటనతో అందరినీ ఆకట్టుకున్న ఈ చిన్నది.. అతి తక్కువ సమయంలోనే స్టార్ హీరోలు అందరి సరసన నటించి మెప్పించింది. కెరియర్ పీక్స్ లో ఉండగానే పెళ్లి చేసుకున్న ఈమె.. ఆ తర్వాత పండంటి కొడుకుకు కూడా జన్మనిచ్చింది. ఇక కొద్ది రోజులు ఇంటికే పరిమితమైన ఈమె.. ఇప్పుడు ఇండియన్ 3, ది ఇండియా స్టోరీ వంటి చిత్రాలతో బిజీగా మారింది. శ్రియా శరణ్.. ప్రముఖ హీరోయిన్ గా పేరు సొంతం చేసుకున్న శ్రియా శరణ్.. తెలుగు, హిందీ భాషలలో భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com